విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :142 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 9 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



- టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకే 'డిజిటల్ ఇండియా'
- డిజిటల్ ఇండియా అనేది టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ప్రయత్నమే
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.
- "డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది
- గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది
- మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువు

# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి



- ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై వివరణ
- ఢిల్లీలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురుతో సమావేశం
- దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయి
- ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది

**అమరావతి**

ఢిల్లీలో రెండో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలతో బిజీబిజీగా గడిపారు. ఈ క్రమంలోనే చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీతో సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ప్రధాని నివాసం సెవన్ లోకకల్యాణ్ మార్గ్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నదుల అనుసంధానంపై ఇరువురు చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్ తాజా నివేదికతో పాటు గోదావరి కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే లాభాలను మోదీకి ముఖ్యమంత్రి వివరించారు. ఈ అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీరు సమృద్ధిగా అందుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్ గ్రిడ్ వంటివి ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని మోదీకి చంద్రబాబు వివరించారు. ఇప్పుడు నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని వివరాలు 2లో..

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత



- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు
- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శు భపరిణామమని వ్యాఖ్య



## చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం

- సీఈసీ రాజీనామా చేయాల్సిందే'
- మోదీ, షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద ఇండీ నేతల ప్రార్థనలు
- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన ఇండీ కూటమి నేతలు
- కన్నాట్‌ప్లేస్ నుంచి రాజ్‌ఘాట్‌కు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు
- మోదీ, అమిత్ షాకు సద్బుద్ధి కలగాలని రాజ్‌ఘాట్ వద్ద నేతల ప్రార్థనలు



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

# పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

- సీఐఐతో 3 దశాబ్దాలుగా అనుబంధం
- ఢిల్లీ సీఐఐ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉంది
- భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదు
- ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా
- నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది



**అమరావతి**

విశాఖలో నవంబర్‌లో జరగనున్న సీఐఐ సదస్సులోనే ఎస్క్రో ఖాతాను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలందరికీ ఈ ఖాతా నుంచే నేరుగా రాయితీలు, ప్రోత్సాహకాలను చెల్లిస్తామని స్పష్టం చేశారు. గతేడాది నిర్వహించిన సదస్సులో ఈ హామీ ఇచ్చామని గుర్తు చేసిన చంద్రబాబు ఏడాదిలోనే ఖాతాను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో తనకు మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉన్నట్లు గుర్తు వివరాలు 2లో..



## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

- అందరూ కట్టుబడి పని చేయాలి
- ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలని లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఐటీడీపీని సాంకేతికంగా బలోపేతం చేయాలి
- వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి

**అమరావతి**

ఐటీడీపీలో వ్యక్తుల కంటే వ్యవస్థకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీపై నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరాలు 2లో..



## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు

- జస్టిస్ దీపాంకర్ దత్తా
- దేశంలో పెరిగిపోతున్న నేరాల గురించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేది
- 'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి

## బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక ఎన్నికలు

- స్థానిక సంస్థల ఏర్పాట్లపై అధికారులతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం
- ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు



# పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

-మొదటిపేజీ తరువాయి



తెలిపారు. అదేవిధంగా ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక పరిస్థితిపై ప్రధానికి సీఎం తెలియజేశారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో ఏపీలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని చంద్రబాబు పేర్కొన్నారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. అలాగే మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా ప్రధానికి చెప్పారు. విశాఖకు మెట్రోను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధానికి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అరుదైన ఘనత సాధించిన మోదీ సేవలను కొనియాడారు. సీఎం, పీఎంగా స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని చూపారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో దేశానికి సేవలు అందించారని ప్రశంసించారు. అనంతరం విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను మోదీకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అందించారు.

అంతకుముందు చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానంపై దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామన్న సీఎం ఆ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చొరవ తీసుకోవాలని అమిత్? షాను విజ్ఞప్తి చేశారు.

**నిధుల కొరత రాకుండా చూడండి**

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కలిశారు. రూ.30,000ల కోట్లతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్–అమరజీవి జలధార పనుల వివరాలను అందజేశారు. పోలవరం పనుల పురోగతిపై ఇరువురు నేతలు సమీక్షించారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం నిర్మాణం పూర్తి చేసి, జాతికి అంకితం చేసేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం పేర్కొన్నారు. పోలవరం నిర్మాణానికి ఎలాంటి నిధుల కొరత రాకుండా చూడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఏపీలో 95 లక్షల గ్రామీణ కుటుంబాల్లో 62 లక్షల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని సీఆర్? పాటిల్?కు చంద్రబాబు వివరించారు. తాజాగా 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు అందించేలా జేజేఎం–అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పనులకు నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చూడాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఐదు నదుల అనుసంధానం పైనా చర్చించారు.

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన చంద్రబాబు అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్?ఆర్? అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా అత్యంత కీలకమని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర తీర ప్రాంత అభివృద్ధితో పాటు కనెక్టివిటీ పెంచేందుకు దోహదపడే బీచ్ రోడ్డు ప్రాజెక్టుపైనా దృష్టి సారించాలన్నారు. తీరప్రాంతంలోని నగరాలు, పర్యాటక ప్రాంతాలు, పోర్టులు, పారిశ్రామిక కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించేందుకు బీచ్ రోడ్ ఉపయోగపడుతుందని అమిత్? షాకు చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను కలిపేలా ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారి, వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం పోర్టుల అభివృద్ధికి 20,378 ఎకరాల ఉప్పు భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. ఏపీలోని వాణిజ్య పంటలకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు

ఏపీలో స్థానిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, సంసిద్ధతపై విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, కార్యదర్శి డా. మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపైనే ప్రధానంగా చర్చించినట్లు పునేఠా తెలిపారు. సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ఠ చర్యలు ఉండాలని ఆదేశించారు.



ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఇవి జరుగుతాయని చెప్పారు. ఇప్పటికే అవసరమైన బ్యాలెట్ బాక్సులను స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ఫైనల్ చేస్తామని అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు.

సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపై తీర్పు మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయగానే ఎన్నికలను విడతల వారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ అనేది పంచాయతీరాజ్, మున్సిపల్? యాక్ట్? ప్రకారం 15 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని అనిల్ చంద్ర పునేఠా తెలియజేశారు.

"ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి సిద్ధమైన ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తాం. బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే స్థానిక సంస్థల వారీగా సిద్ధం చేశాం. రెండు నెలలుగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికలకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధం." – అనిల్ చంద్ర పునేఠా, రాష్ట్ర ఎన్నికల కమిషనర్

# కాసులు కురిపిస్తున్న మొగలి పువ్వులు

**శ్రీకాకుళం :** కాకుళం జిల్లాలో రైతులు వినూత్నంగా మొగలి సాగు చేస్తున్నారు. మొగలి మొక్కల్ని నాటి పుష్పాలతో లాభాలు పొందుతున్నారు. మొగలి పుష్పాల నుంచి తీసిన ఆయిల్‌తో భారీగా ఆదాయం వస్తోంది. మొగలి పువ్వుల నుంచి తీసిన ఆయిల్ లీటర్ రూ.2.50 లక్షలు పలకుతోంది.. సీజన్‌లో అంతకుమించి కూడా డిమాండ్ ఉంటోంది. ఈ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. మొగలి పువ్వుల గురించి మనం వినే ఉంటాం.. కొంతమంది ఇళ్ల దగ్గర ఈ మొగలి చెట్లను పెంచుతుంటారు. రైతులు పొలాలు, కాలువ గట్లపై కూడా పెంచుతారు. తీర ప్రాంతాల్లో ఉండే భూములకు ఈ మొగలి చెట్లు ఎత్తుగా, దట్టంగా పెరిగి రక్షణ గోడగా నిలుస్తాయి. అలాంటి మొగలి చెట్లు శ్రీకాకుళం జిల్లాలో రైతులకు ఆదాయాన్ని తెస్తున్నాయి.. పలు మండలాల్లో దాదాపు 6 వేల హెక్టార్లలో మొగలిని సాగు చేస్తున్నారు. ఈ మొగలి పువ్వుల్ని ఎగుమతి చేసి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక్కడి నుంచి మొగలి పువ్వులు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.ఒక్క కొమ్మ నాటితే ఏడాదిలోగా పిలకలువేస్తూ కంచెగా మారుతుంది. అలాగే ఈ చెట్లకు తెగుళ్లు కూడా రావు.. చుక్కనీరూ అవసరం లేదు. ఏడాదిలో ఒక్కో మొగలి చెట్టు నుంచి నాలుగు నెలల పాటు వెయ్యి పూల వరకు వస్తాయి. మొగలి పువ్వును రైతులు దాదాపు రూ.14 నుంచి 16 వరకు విక్రయిస్తున్నారు. అదే సీజన్‌లో అయితే ఈ ధర ఎక్కువగా ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. అంతేకాదు శ్రీకాకుళం జిల్లాలో ఈ మొగలి పువ్వుల నుంచి



అత్తరు తయారు చేసే పరిశ్రమలు కూడా ఉన్నాయి. అక్కడ ఇత్తడి పాత్రల్లో ఈ మొగలి పువ్వులను వేసి వేడి చేస్తారు.. అనంతరం అందులో నుంచి వచ్చే ఆవిరినిమరో పాత్రలోకి వెళ్లేలా చూస్తారు. అక్కడ చల్లబడిన నూనెను మరో పాత్రలో నిల్వ చేస్తారు.ఈ నూనె సీజన్‌ను బట్టి లీటర్ రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలుకుతుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ నూనెను చైనా, రష్యా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. కాన్పూర్, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా వ్యాపారులు కూడా ఈ ద్రావణాన్ని కొనుగోలు చేస్తారు. ఈ ద్రావణం ఒక లీటరు సేకరించాలంటే.. దాదాపు 20వేల మొగలి పువ్వులు కావాలి. ఈ ద్రావణాన్ని కాస్మెటిక్స్, ఔషధాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాదు కీళ్ల సంబంధిత వాత నొప్పులు తగ్గిస్తుందని చెబుతుంటారు. ఈ మొగలి పువ్వల నుంచి తీసే ద్రావణాన్ని ఒడిశాలోని అగర్‌బత్తీల తయారీకి కూడా పంపిస్తుంటారు. ఈ మొగలి సాగు కూడా వ్యవసాయ అనుబంధంగా ఉందని.. తమకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తే బావుంటుందని రైతులు కోరుతున్నారు.వాస్తవానికి సముద్ర తీర ప్రాంతాలతో పాటుగా కొబ్బరి, జీడిమామిడి తోటలకు రైతులు కంచెలా ఈ మొగలి మొక్కల్ని పెంచుతుంటారు. పొలం గట్లపై, కాలవ గట్లపై కనిపించే ఈ మొగలి చెట్లు ఇప్పుడు రైతులకు ఆదాయాన్ని తీసుకొచ్చేవిగా మారాయి. కొంతమంది రైతులు కొబ్బరి తోటలతో నష్టాలు వచ్చాయని.. వాటిని తొలగించి మొగలి మొక్కల్ని నాటుతున్నారు. ఈ పుష్పాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతులు మాత్రమే కాదు మరికొన్ని చోట్ల కూడా కొంతమంది మొగలి సాగుకు సిద్ధమవుతున్నారు.

# నెల్లూరు మేయర్ అభ్యర్థి ఖరారు...

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరానికి సంబంధించి అధికారిక నోటిఫికేషన్, రిజర్వేషన్ల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకముందే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును పార్టీ తరఫున అధికారికంగా ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైసీపీ ప్రకటించిన మొట్టమొదటి మేయర్ అభ్యర్థి ఆనమే.అనం కుటుంబంలో చాలా కాలం క్రితమే చీలిక వచ్చింది. ఆనం విజయ్ కుమార్ రెడ్డితో ఇతర సోదరులకు సంబంధాల్లేవు. విజయ్‌కుమార్ రెడ్డి చాలాకాలంగా పార్టీలోనే కొనసాగుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల వేళ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి ఫిరాయించడంతో, నెల్లూరు రూరల్ బాధ్యతలను జగన్ ఆయనకే అప్పగించారు. అటు ఆనం విజయ్‌కుమార్ రెడ్డి సతీమణి అరుణమ్మ గతంలో నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆనం కుటుంబానికి నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాత పరిచయాలు, బలమైన క్యాడర్ బలం కార్పొరేషన్ పోరులో పార్టీకి ఉపయోగపడుతుందన్న లెక్కలతోనే జగన్ ఈ ముందస్తు ప్రకటన చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నెల్లూరు వైసీపీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి వర్గాల మధ్య సమన్వయం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ఎవరి వాదన వినకుండా ఆనం విజయ్ కుమార్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నగరంలోని ఇతర వర్గాల ఆశావహులు, ద్వితీయ శ్రేణి నేతలు ఏ మేరకు సహకరిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టీడీపీ తరఫున నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ, రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా చక్రం తిప్పుతూ క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు సాధించారు. ధికార పక్షాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక, అంగబలాన్ని సమకూర్చుకోవడం వైసీపీకి పెను సవాలే. అంతర్గత గ్రూపు విభేదాలను చక్కదిద్దకుండా, రిజర్వేషన్లు తేలకుండానే ముందస్తుగా విసిరిన ఈ మేయర్ పాచికతో జగన్ పార్టీ కేడర్‌ను ఎన్నికల సమరానికి సిద్ధం చేయగలరా లేక అసంతృప్తుల రూపంలో కొత్త తలనొప్పులు కొనితెచ్చుకున్నారా అన్నది వేచి చూడాలి.

## పెట్టుబడులతో రండి.. ఫలాలు అందుకోండి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. "1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నా. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్ 1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఇటీవలే రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం" అని చంద్రబాబు తెలిపారు.

**పరిపాలనలో కృత్రిమ మేధస్సు**

"రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీకు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం.

పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

"దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశాం. విశాఖను ప్రపంచంలోనే అత్యంత సుందరమైన నగరంగా తీర్చిద్దేలా ప్రణాళికలు. రాష్ట్రాభివృద్ధికి బిల్డ్ ఏపీ నినాదాన్ని ముందుకు తెచ్చాం. ప్రధాని మోదీ కాంక్షిస్తున్న 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం. భారత్ అభివృద్ధి ఇప్పుడిప్పుడే మరింత వేగం పుంజుకుంది. మరో 15 ఏళ్లలో నూతన భారత్‌ను చూస్తాం. మోదీ నాయకత్వంలో ఇండియా గ్రోత్ అన్‌స్టాపబుల్. పెట్టుబడులతో రండి, ఫలాలు అందుకోండి." –

## పార్టీ కంటే ఎవరూ గొప్ప కాదు

-మొదటిపేజీ తరువాయి

లోకేశ్ చెప్పారు. వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని లోకేశ్ పేర్కొన్నారు. ఐటీడీపీ కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయడంతో పాటు సభ్యులందరినీ 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని సూచించారు. ఇతర పార్టీ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సాంకేతికంగా ఐటీడీపీ మరింత బలోపేతం కావాలని లోకేశ్? దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్?తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో లోకేశ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ల అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ లైన్‌కు కట్టుబడి ప్రతి నాయకుడు పని చేయాలని, సీనియర్ నేతలకైనా ఇదే వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు పనిచేయాలని సూచించారు. 50 వేల మంది నేతలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు 8300 మంది క్లస్టర్, బూత్ ఇంఛార్జ్?లకు శిక్షణ పూర్తైందని చెప్పారు. పనితీరు ఆధారంగానే నాయకులకు గుర్తింపని, ఇందులో సిఫార్సులు, పైరవీలకు తావులేదని లోకేశ్ స్పష్టం చేశారు. గ్రాస్‌రూట్ కేడర్‌కు పార్టీ కార్యక్రమాలను చేరువ చేసేందుకు ఏఐని వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీపై ప్రతి నాయకుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్టీ కేడర్ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ కొనసాగింపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. తొలిదశలో అవకాశం రానివారికి మలివిడతలో అవకాశం కల్పిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

## మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆమె రూ.75 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల విలువైన స్త్రీ నిధి రుణాలను, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని, దీని ద్వారా సుమారు 28 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వివరించారు. "గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది" అని అనిత అన్నారు. రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు 'ఈగల్ టీమ్స్' ఏర్పాటు చేశామని, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## విజయసాయి గ్రౌండ్ వర్క్ సీరియస్ గానే ఉందే

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమవుతున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ప్రజల ఎజెండాగా 15 అంశాలను ప్రకటించానని, ఈ నెల 8న తిరుపతిలో నిర్వహించనున్న తన నాలుగో ప్రెస్‌మీట్‌లో మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందుంచనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కలియుగ దైవమైన తిరుమలేశ్వరుడి సన్నిధిలోని తిరుపతిని ఈ సమావేశానికి వేదికగా ఎంచుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. రాయలసీమ ఎదుర్కొంటున్న కరువు, ఎల్‌నినో ప్రభావం, ఉపాధి అవకాశాల కొరతతో జరుగుతున్న వలసలు వంటి అంశాలపై సమావేశంలో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు.అదే సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్న రెండు కుటుంబాలపై కూడా తన విమర్శలను కొనసాగించనున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. రాయలసీమ అభివృద్ధి, ప్రాంతీయ సమస్యలు, రాష్ట్ర రాజకీయాల్లో కుటుంబాల ప్రభావం వంటి అంశాలను ప్రస్తావించనున్నట్లు తెలిపారు. గతంలోనూ రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి, యువతకు అవకాశాలపై ఆయన పలు వ్యాఖ్యలు చేశారు.మన సంస్కృతి, భారతీయతపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా తిరుపతి సమావేశంలో ప్రస్తావిస్తానని విజయసాయిరెడ్డి చెప్పారు. రాష్ట్రంలోనే ఒక వర్గం మైనార్టీగా మారిపోయే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, దీనికి సంబంధించి మరో ఐదు ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచుతానన్నారు. అయితే ఆ ఐదు ప్రతిపాదనలు ఏమిటన్నది ఆయన ఇంకా వెల్లడించలేదు. విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రక్రియను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. విజయదశమి తర్వాత పార్టీని ప్రారంభించే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గతంలో వెల్లడించారు. పార్టీ విధానాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడం, నిత్యావసరాల ధరలను తగ్గించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్–విద్య–ఉద్యోగాలకు ప్రాధాన్యం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని కూడా ప్రకటించారు.ఇప్పటివరకు విజయసాయిరెడ్డి విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో తన రాజకీయ కార్యాచరణకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. రాయలసీమ తర్వాత ఉత్తరాంధ్రకు కూడా ప్రాంతీయ అభివృద్ధి, నీటి సమస్యలు, వలసలు, పరిశ్రమలు వంటి అంశాలపై ఆయన ప్రత్యేక ప్రతిపాదనలు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో జరగనున్న నాలుగో ప్రెస్‌మీట్‌లో విజయసాయిరెడ్డి ప్రకటించబోయే ఐదు కొత్త ప్రతిపాదనలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# చంద్రబాబు విజన్ తో మిగులు విద్యుత్తు గంటా.







**ఆనందపురం, పెన్ సత్తా, అక్టోబర్ 08:** విద్యుత్ సంస్కరణలు చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను మిగులు విద్యుదుత్పత్తి రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం చంద్రబాబు కు దక్కుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన పీఎం సూర్యఘర్ సేవా సేతు అభియాన్ లో ఆయన పాల్గొన్నారు. సౌర విద్యుత్ ఉద్యమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో పీఎం నరేంద్ర మోదీ సూర్యఘర్ పథకాన్ని రూపొందించారన్నారు. నెట్ జీరో లక్ష్యంగా ప్రభుత్వ కార్యాలయాల పై సౌర పలకలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో అతిపెద్ద అసెంబ్లీ నియోజకవర్గ మైన భీమిలిని విద్యుదుత్పత్తిలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని సూచించారు. సబ్సిడీతో అందిస్తున్న సౌర పలకలను ఇళ్ల పై ఏర్పాటు చేసుకుని ప్రజలంతా సూర్య ఘర్ ఫలితాలు పొందాలని కోరారు. అతి తక్కువ సరఫరా నష్టాలతో ఈ.పి.డి.సి.ఎల్. దేశం లోనే అత్యుత్తమ మైన కంపెనీగా నిలిచిందని ప్రశంసించారు. అంతకు ముందు సౌర విద్యుత్ కు సంబంధించిన స్టాల్స్ ను సందర్శించారు. సేవా సేతు అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్.ఈ. సింహాద్రి నాయుడు, ఈ.ఈ. పోలాకి శ్రీనివాస్, ఏడీఈలు రాజశేఖర్, కిరణ్ కుమార్, సాయి సుధాకర్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, సుభాష్ చంద్రబోస్, బి.ఆర్.బి. నాయుడు, కసిరెడ్డి దామోదరరావు, బమ్మిడి ఉమ, పాండ్రంగి అప్పలరాజు, అప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం





**అమరావతి, అక్టోబర్ 08:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ అధ్యక్షతన, టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ శిక్షణా కార్యక్రమం, ఐటీడీపీ పై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. గురువారం ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు నిరంతర శిక్షణ అందిస్తూ సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఐటీడీపీ ని సాంకేతికంగా మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థవంతంగా తిప్పికొట్టేలా పార్టీ డిజిటల్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. కార్యకర్తలను 'మై టీడీపీ యాప్'తో అనుసంధానం చేసి పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని లోకేష్, పల్లా అన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం కలెక్టర్.

**అనకాపల్లి ఎన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం.**

**ఉచిత పరీక్షలు, నిపుణులైన వైద్యుల సేవలు.**

**ఎమ్మెల్యే కొణతాల తో కలిసి పాల్గొన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.**



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 08:** జిల్లాలో ఎన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పురస్కరించుకుని 17-09-2026 నుండి 17-10-2026 వరకు నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్-2026"లో భాగంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఉదయం యన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రిలో కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సేవా సంకల్ప్" కార్యక్రమంలో భాగంగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని, జిల్లా ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం ప్రపంచం లోనే 5 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుందని, 2047 నాటికి దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నిరంతర కృషి జరుగుతోందని చెప్పారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఎన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రిలో 'సేవా సంకల్ప్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసామని, ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరాలజీ వంటి 15 విభిన్న రకాల సూపర్ స్పెషాలిటీ విభాగాలకు చెందిన వైద్యులు సామాన్య ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందిస్తున్నారని చెప్పారు. అక్రమంగా పిల్లల దత్తత తీవ్ర నేరం...సిఏఆర్ఏ పోర్టల్ ద్వారానే పిల్లల దత్తత. చట్టబద్ధ మైన దత్తతకే ప్రాధాన్యం... అనాథ పిల్లల రక్షణ మన అందరి బాధ్యత పిలుపు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా బాలల సంరక్షణ విభాగ పరిధిలో "ప్రత్యేక దత్తత విభాగం" కొనసాగుతోంది. ఈ విభాగంలో 0 నుండి 6 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలు, తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలను, తల్లి లేదా తండ్రి పెంచుకోలేని పరిస్థితిలో చట్టబద్ధంగా అప్పగించిన పిల్లలను, వదిలివేయబడిన పిల్లలకు సంరక్షణార్థం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎవరైతే పిల్లలు లేని వారు ఉంటారో, వారికి సిఏఆర్ఏ.ఎన్ఐసి.ఇన్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే వారికి చట్ట బద్దంగా పిల్లలను దత్తత ఇవ్వటం జరుగుతుంది. జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి పిల్లలు కనిపించినట్లు అయితే వారిని మహిళా, శిశు సంక్షేమ శాఖకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగముగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతము, బాలింతలకు పౌష్టికా ఆహార పంపిణీ, పసి పిల్లలకు అన్న ప్రసన్నము జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా జరిగింది. ఈ పౌష్టికాహార కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వర్యుల నాయకత్వంలో రాష్ట్రం లోని పెట్టుబడులను ఆకర్షిస్తూ, వికసిత భారత్ కు తోడుగా 'వికసిత ఆంధ్రప్రదేశ్' సాధన దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డిఎం ఒహెచ్ఓ), ఐసిడిఎస్ పీడీ, ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి (డిసిహెచ్ఎస్), యన్.టీ.ఆర్. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 12.82 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 08:** మండలం కొత్తూరు పంచాయతీ పరిధిలో విఎంఆర్డీఏ నిధులు సుమారు రూ. 8.36 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న పార్కు, అలాగే బీఆర్టీ కాలనీలో సుమారు 4.46 కోట్ల రూపాయలతో నిర్మాణంలో ఉన్న నూతన కళ్యాణ మండపం అభివృద్ధి పనులను మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కు, కళ్యాణ మండపం నిర్మాణ పనుల పురోగతిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా మౌలిక వసతులు, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే కొణతాల ఆదేశించారు.

# చెర్లోపల్లి కాలువ పూడికతీత పనులు ప్రారంభం.





**ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలతో చర్యలు.**

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 08:** నియోజకవర్గం లోని అనకాపల్లి మండలం, తుమ్మపాల గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా పూడిక పేరుకుపోయి సమస్యగా మారిన చెర్లోపల్లి కాలువకు పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు, అనకాపల్లి జివిఎంసి సహకారంతో కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తుమ్మపాల గ్రామానికి చేరుకుని జరుగుతున్న పూడికతీత పనులను స్వయంగా పరిశీలించారు. కాలువను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నో ఏళ్లుగా చెర్లోపల్లి కాలువలో పేరుకుపోయిన పూడిక తొలగింపుతో కాలువలో నీటి ప్రవాహం మెరుగుపడటంతో పాటు, పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు, స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యా బోధన వెట్రిసెల్వి.

**దెందులూరు, పెన్ సత్తా, అక్టోబర్ 08:** జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యా బోధన అందిస్తున్నామని, అందుకు తగిన విధంగా విద్యార్థులు కష్టంతో కాక ఇష్టంతో విద్య నభ్యసించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యార్థులకు ఉద్బోధించారు. దెందులూరు మండలం సింగవరం లోని మావులేటి సోమరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిభ స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. విద్యార్థులకు అవసర మైన పాఠ్య, నోట్ పుస్తకాలూ, యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగ్ లు వంటివి ఉచితంగా అందిస్తూ, మధ్యాహ్న భోజనం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ క్లాస్ రూంలు, క్రీడా మైదానాలు, ల్యాబ్ లు, వంటి మౌలిక సదుపాయాలు అన్నీ ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన టీచర్స్ విద్యా బోధనా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న చేయూతతో విద్యార్థులు విద్యపై దృష్టి కేంద్రీకరించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి పెరిగిందన్నారు. ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయులు నిర్దేశించిన సమయానికి పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రంలో ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ సుమతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికల పై ఎమ్మెల్యే దగ్గుపాటి కీలక భేటీ.

- టిడిపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడితో ఎమ్మెల్యే సమావేశం.
- పల్లా శ్రీనివాసరావు గారితో పలు అంశాల పై చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.





**అనంతపురం, పెన్ సత్తా, అక్టోబర్ 08:** స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలో కీలక నాయకులతో సమావేశమయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ను, రాష్ట్ర మంత్రి సవిత, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాల పై రాష్ట్ర అధ్యక్షుడి తో ఎమ్మెల్యేలు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు తో అనంతపురం నియోజకవర్గంలో పార్టీ పరంగా ఉన్న తాజా రాజకీయ పరిస్థితులు, స్థానికంగా నెలకొన్న పరిణామాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన చర్యల పై ప్రధానంగా చర్చించారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తలు మరింత సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయడం వంటి అంశాల పై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు కీలక దిశానిర్దేశం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అనంతపురం స్థానిక సంస్థల ఎన్నికలలో మేయర్, మున్సిపాలిటీ స్థానాలతో పాటు పంచాయతీల్లోనూ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## విశాఖలో భారీ డ్రగ్స్ పట్టివేత - ముగ్గురు అరెస్ట్.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 08:** విశాఖ నగరంలో పోలీసులు భారీగా మత్తు పదార్థాలను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం సాయంత్రం త్రీ టౌన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఈస్ట్ పాయింట్ కాలనీ, చినవాల్తేరులో బుధవారం తనిఖీలు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం క్రైమ్ నంబర్ 157/2026 కింద ఎన్డీపీఎస్ చట్టం 22(సి), 20(బి)(ఐఐ)(సి) రెడ్ విత్ 8(సి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అరెస్ట్ అయిన వారిలో అనకాపల్లి జిల్లా, అచ్చుతాపురం మండలం, ఎర్రవరం గ్రామానికి చెందిన అద్దేపల్లి మధు (26), గాజువాక పెదగంట్యాడ బీసీ రోడ్డుకు చెందిన పట్నాల వెంకట శివప్రసాద్ (28), గాజువాక శ్రీనగర్ అఫీషియల్ కాలనీకి చెందిన తిప్పల విద్యాసాగర్ (31) ఉన్నారు. నిందితుల నుండి పోలీసులు భారీగా ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. మొదటి నిందితుడి నుండి 1 కిలో హాష్ ఆయిల్, ఏపీ40 ఎల్యూ 7743 నంబర్ గల బాలెనో కారు, రూ.10 వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రెండవ నిందితుడి నుండి 20 గ్రాముల ఎండీఎంఏ, రూ.10 వేల నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ ఏసిపి లక్ష్మణ మూర్తి, 3 టౌన్ సిఐ ఎల్.అప్పల నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారు ఎవరిని కూడా ఓటరుగా నమోదు కాకుండా విడిచిపెట్టకూడదు.

ఎం గౌతమి ఓటర్ జాబితా పరిశీలకులు వెల్లడి.




**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 08:** ఓటర్ల జాబితా పరిశీలకులు గురువారం జిల్లాలో పాయకరావుపేట, యలమంచిలి, చోడవరం నియోజకవర్గాలలో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు నమోదుకు, తొలగింపునకు, చిరునామా మార్పుకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అందరు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు, అసిస్టెంట్ ఎలెక్టోరల్ ఆఫీసర్లకు పలు సూచనలు జారీ చేయడం జరిగింది. అర్హత కలిగిన వారు ఎవరూ కూడా ఓటరుగా నమోదు కాకుండా విడిచిపెట్టకూడదని ఆదేశించారు. పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఓటర్ల జాబితాలను కూడా పరిశీలించడం జరిగింది. బూత్ స్థాయి అధికారులు అందరూ ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలను తిరిగి పునః పరిశీలించాలని ఆదేశించారు.

# గాలి, భూమి, నీరు ఎంత అవసరమో నేడు విద్యుత్ అవసరం.





- సోలార్ ప్యానల్స్ ఏర్పాటుతో నాణ్య మైన విద్యుత్తు తో పాటు పర్యావరణ పరి రక్షణ సాధ్యం.
- కొత్తపేటలో జరిగిన సేవా సేతు అభియాన్ లో ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు.

**కొత్తపేట, పెన్ సత్తా, అక్టోబర్ 08:** గాలి, భూమి, నీరు ఎంత అవసరమో నేడు విద్యుత్ అవసరం కూడా అంతే ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు వ్యాఖ్యానించారు. కొత్తపేట ఎలక్ట్రికల్ సబ్ డివిజన్ ఆఫీస్ నందు పీఎం సూర్యఘర్ బిజిలి యోజన సంబంధించి ఏర్పాటు చేసిన సేవా సేతు అభియాన్ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొత్తపల్లి రాంబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి చిట్టిరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీరామకృష్ణ, టి అశోక్, పి నరేష్ లతో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి కుటుంబం సౌర విద్యుత్‌ను వినియోగించుకుని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చున్నారు. ప్రతీ ఒక్కరు ఇంటికి సూర్య ఘర్ కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీలు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. నియోజకవర్గానికి 3,365 మందికి అవకాశం ఇచ్చారని తెలిపారు. ఆలమూరు 632, ఆత్రేయపురం 864, కొత్తపేట1,123, రావులపాలెం 746 అవకాశం ఉండగా ఇప్పటివరకు 679 మంది మాత్రమే వినియోగించు కున్నారన్నారని, ఇది చాలా తక్కువన్నారు. మొత్తం అందరూ వినియోగించు కోవాలనే ఉద్దేశంతోనే సేవా సేతు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి నెలాఖరు వరకు మాత్రమే ఈ సోలార్ సబ్సిడీలు ఉంటాయన్నారు. తరువాత సబ్సిడీలు ఉండవన్నారు. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనం కట్టే కరెంటు బిల్లుని లోన్ కిస్తీ రూపంలో కడితే లోన్ దాదాపుగా క్లియర్ అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా జిల్లా మీద దృష్టి సారించి రూ.240 కోట్లతో మొత్తం అంతా త్రీ పేజ్ చేయాలని సూచించారన్నారు. మన నియోజకవర్గానికి రూ.30 కోట్లు కేటాయించారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు, విద్యుత్ సిబ్బంది అవసర మైన సమాచారం, మార్గదర్శకత్వం అందించాలనే దృక్పథంతో సేవా సేతు అభియాన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం, ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీనితో పాటు ఆన్-ది-స్పాట్ నమోదు ప్రక్రియ చేపట్టేందుకు 'సేవా సేతు' శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఒక్కసారి సోలార్ ప్యానల్ ఏర్పాటుతో 20 సంవత్సరాల వరకూ ఉచిత విద్యుత్ పొందవచ్చున్నారు. ఓసి, బిసి వారికి త్రీ కేవీకి రూ.78,000, 2 కేవీకి రూ.60వేలు సబ్సిడీ అందుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వారికి 2 కేవీ వరకూ పూర్తిగా ఉచితంగా అందుతుందన్నారు. ఓసి,బిసి వారికి యూనిట్ ఏర్పాటుకు మిగిలిన సొమ్మును సైతం లోన్ కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు వల్ల నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఈ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసినచోట 3 ఫేస్ ట్రాన్స్ఫార్మర్ల కిందగా మార్పు చెందుతాయన్నారు. దానితో లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు 2 కేవీ సోలార్ ప్యానల్ ఏర్పాటుతో ఉచిత విద్యుత్తు లభించడంతోపాటు నెలకు రూ.200 చొప్పున సంవత్సరానికి రూ.2400 వారికి అందించడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు ఇప్పటికే రూ.200 యూనిట్లు ఉచితంగా అందుతుంది కదా అనే ఉద్దేశంతో ఉన్నారని అయితే భవిష్యత్తులో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకొని వారికి అది తొలగించే అవకాశం కూడా ఉండవచ్చని అన్నారు. కనుక తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

# జిల్లాలో స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి.

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.





**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 08:** జిల్లాలో స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు, నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. గురువారం ఉదయం అమరావతి లోని ఏపీ ఎలక్షన్ కమీషన్ కార్యాలయం నుంచి స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఐఏఎస్ (రిటైర్డ్) సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా పరిధిలో స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు, నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ నకు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. అనకాపల్లి జిల్లా పరిధిలో రెండు మున్సిపాలిటీలతో పాటు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధి లోని 9 వ జోన్ విస్తరించి ఉందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ (లోకల్ బాడీస్) స్థానిక సంస్థలకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారు వరకు ఉన్న అన్ని మార్గదర్శకాలను పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నియామకానికి సంబంధించిన ఆర్డర్లు జారీ అయ్యాయని, సంబంధిత అధికారి త్వరలోనే బాధ్యతలు స్వీకరిస్తారని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సద్ధంగా ఉందని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జడ్పి డిప్యూటీ సిఈఓ సందీప్, మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ....పంచాయతీ రాజ్ పనులకు సంబంధించి నిర్దేశించిన సమయానికి గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలని, మాస్టర్ రోల్స్ సరిగ్గా జనరేట్ అవ్వాలని ఆదేశించారు. గత సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్ల జాబితాలను రీవర్క్ చేసి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో లేదా రిజర్వేషన్ల రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. జిల్లా లోని 6,333 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను రేపటికల్లా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గత 5 సంవత్సరాలలో పోలింగ్ సమయంలో తలెత్తిన సమస్యలు, గొడవల వివరాలను స్థానిక సి.ఐ, ఎం.ఆర్.ఓ లతో కలిసి సమగ్రంగా సమీక్షించాలని తెలిపారు. సరైన వర్గీకరణ ద్వారానే సీసీటీవీల ఏర్పాటు, వీడియోగ్రఫీ, ఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు, బలగాల మోహరింపు పక్కాగా ప్రణాళిక రచన చేయవచ్చని స్పష్టం చేశారు.గతం (గత ఎన్నికల) వివరాలను, నిబంధనలను సక్రమంగా తనిఖీ చేసి, నిపుణుల సలహాలతో రిజర్వేషన్ల జాబితా డ్రాఫ్ట్‌ను సిద్ధం చేసి అధికారులకు పంపాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి చర్చించి సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత పవిత్ర మైనదని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనలకు కట్టుబడి విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ...గత ఎన్నికల పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయినందున, ఎస్హెచ్ఓ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను పునఃపరిశీలించి సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా వర్గీకరించాలని సూచించారు. పరిమితంగా ఉన్న పోలీసు బలగాలను సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని తెలిపారు. భద్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాలకు కాంపౌండ్ వాల్స్ కచ్చితంగా ఉండేలా చూడాలని, అవసర మైన చోట్ల తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. సమస్యాత్మక కేంద్రాలలో నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించేలా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు ఇబ్బంది పడకుండా తాగునీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, సమన్వయంతో పనిచేసి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సందీప్, మున్సిపల్ కమిషనర్లు రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవముల కరపత్రాన్ని ఆవిష్కరించిన కొణతాల.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 08:** నవయువతరం స్వచ్ఛంద సంస్థ, పార్క్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దేవీ నవరాత్రుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అమ్మవారి దర్శనానికి వచ్చి భక్తులు ఇబ్బంది ఇబ్బంది కలక్కుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారపరెడ్డి పరమేశ్వర రావు, మల్ల సురేంద్ర, పిల నాగ శ్రీను, దూలం గోపి, మారిశెట్టి భాస్కర్, బుద్ధ జగన్, కొణతాల కుమార్, యూసఫ్, వంశీ, కుమార్, పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది



'డిజిటల్ ఇండియా' కార్యక్రమం టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జరిగిన ఒక ప్రధాన ప్రయత్నంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. సాంకేతికత అనేది డిజిటల్ అంతరాన్ని తగ్గించి, కేవలం వనరులు ఉన్న కొద్దిమందికే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతీ ఒక్కరికీ అందాలనేదే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పరివర్తనలో మొబైల్ ఫోన్‌ను కేంద్ర బిందువుగా మార్చడం ద్వారా సాధారణ పౌరులకు కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దేశ రాజధాని దిల్లీలోని యశోభూమిలో జరిగిన పదో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ)లో ఈ మేరకు ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

"డిజిటల్ అంతరం రూపంలో దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోంది. గత 10-12 ఏళ్లుగా మొబైల్ ఫోన్ ఆధునిక సమాచార సాధనంగానే కాకుండా, సుపరిపాలనకు ఒక ముఖ్య సాధనంగా కూడా ఆవిర్భవించింది. మొబైల్ ఫోన్ డిజిటల్ ఇండియా దార్శనికతకు కేంద్ర బిందువుగా నిలిచింది. సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగంలో సంస్కరణలు చేపట్టింది. ఆ రంగంలో మౌలిక సదుపాయాలను విస్తరించింది. మొబైల్ ఫోన్లు, ఇతర టెలికాం హార్డ్‌వేర్‌లు దేశంలోనే తయారయ్యేలా చూడటంపై దృష్టి సారించింది. దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరుకుంది. ప్రస్తుతం 5.5 లక్షలకు పైగా బేస్ స్టేషన్లు ఈ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం పది రెట్లు పెరిగింది. దేశం 5జీ-రీచ్‌అవుట్ భవిష్యత్తు వైపు పయనిస్తోంది. "

**'మొబైల్ ఫోన్ సుపరిపాలనకు కీలకంగా మారింది'**

ప్రభుత్వ పథకాల పంపిణీలో మొబైల్ ఫోన్లు, డిజిటల్ కనెక్టివిటీ పోషిస్తున్న పాత్రను ప్రధాని మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) ద్వారా రూ.50 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ అయ్యాయని అన్నారు. ఆ డబ్బు తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా నివారించడం ద్వారా సుమారు రూ.5 లక్షల కోట్లు ఆదా చేశామని వివరించారు. వందలాది ప్రభుత్వ సేవలు ఇప్పుడు మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల నగదు నేరుగా లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ అవుతున్నాయని వెల్లడించారు.

"ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు లింక్ అయిన బ్యాంకు ఖాతాలకు రూ. 50 లక్షల కోట్లు చేరాయి. తత్ఫలితంగా సుమారు రూ.5 లక్షల కోట్లు ఆదా అయ్యాయి. ఈ మొత్తం తప్పుడు చేతుల్లోకి వెళ్లకుండా నివారించాం. ఇలాంటి అవకతవకలను అరికట్టే ప్రయత్నాలను కొనసాగించడానికి నేను కట్టుబడి ఉన్నాను. పీఎం కిసాన్ కింద రూ. 4 లక్షల కోట్లను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశాం. ఈ డబ్బు వారి ఖాతాలో జమ అయినప్పుడు రైతుల మొబైల్ ఫోన్‌లకు నోటిఫికేషన్ వస్తుంది. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను గతంలో పొందలేని కోట్లాది మంది చిన్న రైతులకు ఈ డబ్బు అందింది. మొబైల్ ఫోన్ ఇకపై కేవలం సమాచార మార్పిడి లేదా చాటింగ్ సాధనం మాత్రమే కాదు. ఇది పౌరులకు తక్కువ ప్రయాణం, తక్కువ నిరీక్షణ, తక్కువ ఖర్చు, ఎక్కువ సౌకర్యాన్ని కల్పించింది" అని మోదీ వ్యాఖ్యానించారు.

టెలికాం రంగంలో భారత్ సాధించిన ప్రగతిలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ వేదిక దేశ ప్రగతిని, దాని ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక వేదికగా ఆవిర్భవించిందని అభిప్రాయపడ్డారు. గత దశాబ్ద కాలంలో దేశ టెలికాం మౌలిక సదుపాయాల విస్తరణను కూడా ప్రధాని ప్రముఖంగా ప్రస్తావించారు. ఇందులో భాగంగా మారుమూల ప్రాంతాలలో సెల్ టవర్ల ఏర్పాటు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ల విస్తరణ, డేటా మరింత అందుబాటులోకి రావడం వంటి అంశాలను వివరించారు.

**ఆ మోసాలపై వరల్డ్‌వైడ్ ఫ్రేమ్‌వర్క్ ఉండాలి : మోదీ**

సైబర్ మోసాలు, డీప్‌ఫేక్‌లు, డిజిటల్ నేరాలను ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్త చట్రం (ఫ్రేమ్‌వర్క్) కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. డిజిటల్ మోసాలు దేశ సరిహద్దులను దాటాయని, అందుకే సంబంధిత వర్గాలన్నీ సమన్వయంతో పనిచేయాలని కోరారు. డిజిటల్ మోసాలను అరికట్టడానికి ప్రభుత్వాలు, టెక్నాలజీ కంపెనీలు, టెలికాం ఆపరేటర్లు, ఆర్థిక సంస్థలు యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని పొందినప్పుడే టెక్నాలజీ విస్తృత స్థాయికి చేరుకోగలదని అభిప్రాయపడ్డారు.

**ఐఎంసీపై సింధియా ప్రశంసలు**

భారత్‌కు ప్రపంచ సాంకేతిక ఆశయాలను ముందుకు నడిపించడానికి అవసరమైన మానవ వనరులు (మ్యాన్‌పవర్, చలనశీలత(మొబిలిటీ), దృక్పథం(మైండ్‌సెట్) ఉన్నాయని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అభిప్రాయపడ్డారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) దేశ సాంకేతిక సామర్థ్యాలను ప్రపంచానికి ప్రదర్శించే వేదికగా పరిణామం చెందాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యంత తక్కువ ధరకే డేటా అందిస్తున్న దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని అన్నారు. బ్రాడ్‌బ్యాండ్ చందాదారుల సంఖ్య దశాబ్దం క్రితం కేవలం 6 కోట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 110 కోట్లు దాటిందని చెప్పారు.

# చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం



స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశీస్సులతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ ఎంపీలు స్పష్టం చేశారు. జజుజ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి దాదాపు 300 మంది ఉభయ సభల ఎంపీలు బస్సులో రాజ్ ఘాట్‌కు వెళ్లారు. జాతిపిత మహాత్మా గాంధీ స్మారకం వద్ద ఒక్కొక్కరుగా నివాళు లర్పించారు. దిల్లీలో శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్టు తెలిపారు.

అంతకుముందు మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఓట్ల దొంగతనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యువత సమస్యలన్నీ ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, వల్లభ్ భాయ్ పటేల్ వంటి మహానాయకులు సాధించి పెట్టిన స్వేచ్ఛను, ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమను రెండు రోజులుగా నిరసన తెలపకుండా అడ్డుకున్నారని, మొదటి రోజు ఎన్నికల సంఘం వద్ద, బుధవారం జంతర్ మంతర్ వద్ద అడ్డుకుని దాడులు చేశారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేష్ కుమార్, మోహన్ భగవత్ లు నేరపూరిత కుట్ర ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఓట్లను దొంగిలించి దేశాన్ని హైజాక్ చేశారని, త్వరలోనే ఆ నలుగురిని చట్టం ముందుకు తెస్తామన్నారు.

"రాజ్యసభ, లోక్‌సభలకు చెందిన సుమారు 300 మంది ఎంపీలు శాంతియుతంగా నిరసన తెలపాలని భావిస్తున్నారు. రెండు రోజులుగా మమ్మల్ని నిరసన చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారు. మొదటి రోజు, మమ్మల్ని ఎన్నికల సంఘం కార్యాలయం బయట అడ్డుకున్నారు. ఆ తర్వాత, జంతర్ మంతర్ వద్ద నిరసన తెలపాలని మేము భావించాము. బుధవారం మీరు చూసినట్లుగా, మమ్మల్ని అక్కడ కూడా అడ్డుకున్నారు. మా వాళ్లపై దాడులు చేశారు. మా వాళ్లను కొట్టారు. వాళ్లకు శిక్ష పడుతుంది. ఇది మా హామీ. వాస్తవం ఏమిటంటే నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్, మోహన్ భగవత్?లు ఒక నేరపూరిత కుట్ర ద్వారా దేశాన్ని హైజాక్ చేశారు. రాజ్యాంగాన్ని నాశనం చేశారు. ఓట్లను దొంగిలించారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రతిపక్షంగా మేము హామీ ఇస్తున్నాం. వారిని న్యాయస్థానం ముందు నిలబెడతాం. ఈ నలుగురిని చట్టం ముందు నిలబడటాన్ని మీరు చూస్తారు."

**రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అపాయింట్‌మెంట్ కోరిన ఇండీ కూటమి**

ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు. ఇందులో పాల్గొనేందుకు బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇప్పటికే దిల్లీకి చేరుకున్నారు.

**'చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతాం'**

ఇదిలా ఉండగా, సీఈసీకి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఇండీ కూటమి ఎంపీలు పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ గురువారం భోపాల్‌లో ఆందోళన నిర్వహించింది. వ్యాపమ్ స్క్వేర్ నుంచి బోర్డ్ ఆఫీస్ స్క్వేర్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" అనే నినాదంతో భోపాల్ నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ఓటు హక్కును కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తమ చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామని తెలిపారు.

# రియాద్‌పై హూతీల దాడులు
# విమాన సర్వీసులు రద్దు చేసిన భారత్

సౌదీ అరేబియాలో పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఆభా అంతర్జాతీయ విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుని హూతీ రెబల్స్ దాడులకు పాల్పడటంతో విమాన రాకపోకలపై ప్రభావం పడింది. భద్రతా కారణాలతో భారత్‌కు చెందిన పలు విమానయాన సంస్థలు రియాద్ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశాయి. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ రియాద్‌కు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే విమానాలను అక్టోబర్ 10 వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి. ప్రస్తుత పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థలు తెలిపాయి. రద్దైన టికెట్లకు పూర్తి రిఫండ్ లేదా ఉచితంగా మరో తేదీకి మార్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించాయి. గురువారం దిల్లీ నుంచి రియాద్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కూడా పరిస్థితుల నేపథ్యంలో తిరిగి దిల్లీకి వచ్చేసింది. అనంతరం ఆ విమానాన్ని రద్దు చేశారు. ప్రయాణికులకు పూర్తి రిఫండ్ అందిస్తామని ఎయిరిండియా తెలిపింది. కోచి నుంచి రియాద్‌కు వెళ్లాల్సిన రెండు విమానాలు కూడా రద్దయ్యాయి. కోచి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం రాత్రి బయల్దేరాల్సిన అకాసా ఎయిర్ క్యూ523, సౌదియా ఎస్‌వీ775 విమానాలను రద్దు చేశారు. ఈ విమానాల్లో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థల కస్టమర్ కేర్‌ను సంప్రదించి తదుపరి ప్రయాణ ఏర్పాట్ల గురించి తెలుసుకోవాలని విమానాశ్రయ అధికారులు సూచించారు. రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఆభా విమానాశ్రయంపై అక్టోబర్ 6, 7 తేదీల్లో దాడులు జరిగినట్లు సౌదీ అధికారులు తెలిపారు. ఈ ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, 36 మంది గాయపడ్డారు. ఆభా విమానాశ్రయంలో ఇద్దరు మృతి చెందగా, 28 మంది గాయపడ్డారు. కింగ్ ఖలీద్ విమానాశ్రయంపై జరిగిన దాడిలో ఒకరు మరణించగా, ఎనిమిది మంది గాయపడ్డారు. ఆ దాడులకు యెమెన్‌లోని హూతీ మిలీషియా బాధ్యత వహించినట్లు సమాచారం. రియాద్ వైపు ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు తెలిపాయి. ఖమీస్ ముషైత్ వైపు వచ్చిన మరో క్షిపణిని కూడా అడ్డుకున్నట్లు వెల్లడించాయి. క్షిపణులను అడ్డుకునే సమయంలో కిందపడిన శకలాల కారణంగా రియాద్‌లోని ఓ కిండర్‌గార్టెన్, ఓ వైద్య కేంద్ర భవన సముదాయానికి నష్టం వాటిల్లినట్లు సౌదీ పౌర రక్షణ విభాగం తెలిపింది. దాడులకు ప్రతిస్పందనగా సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు యెమెన్‌లో హూతీలకు చెందిన 82 సైనిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ప్రకటించాయి. సౌదీలోని పౌరులు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్న దాడులను సహించబోమని సంకీర్ణ దళాల ప్రతినిధి హెచ్చరించారు. ఇక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపిన భారత్.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. సౌదీ ప్రజలకు, ప్రభుత్వానికి భారత్ అండగా ఉంటుందని పేర్కొంది.

**భారతీయులకు సూచనలు**

మరోవైపు సౌదీలోని భారతీయులకు రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైనప్పుడు ఇళ్లలోనే ఉండాలని సూచించింది. స్థానిక అధికారులు అధికారికంగా జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరింది. దాడులకు సంబంధించిన వీడియోలు, వార్తలను ధృవీకరణ లేకుండా ఫార్వర్డ్ చేయడం లేదా సోషల్ మీడియాలో మళ్లీ పోస్టు చేయవద్దని హెచ్చరించింది. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ సాధారణంగానే పనిచేస్తున్నాయని తెలిపింది.

## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్



దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాలను సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియకు సంబంధించి తీసుకువచ్చిన 2023 చట్టాన్ని సైతం ఈ పిటిషన్‌లో సవాలు చేశారు. ముఖ్యంగా కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని పిటిషనర్ తీవ్రంగా తప్పుబట్టారు. మరోవైపు, 'సర్' ప్రక్రియను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ఒక్కటే తమ అంతిమ లక్ష్యం కాదని, ఆయన స్థానంలో మరొకరు వచ్చినా మార్పు ఉండదని, అందుకే ఆ వివాదాస్పద ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలని నిరసనకారులు స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీ నుంచి సీజేపీ, వివిధ విద్యార్థి సంఘాలు సుదీర్ఘ పోరాటాలకు పిలుపునిచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించేందుకు సిద్ధమవుతోంది.

## సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు



మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చే విషయంలో సుప్రీంకోర్టు క్షమా గుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయని, దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేవని అన్నారు. ఎందుకంటే ఆ రోజుల్లో హత్యలు చాలా అరుదుగా జరిగేవని, కానీ ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మర్డర్ కేసులో మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చుకున్న ఒక ఖైదీని ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ వ్యాఖ్యలు చేశారు.

**'క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి'**

'సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఒక తండ్రి తన సొంత పెద్ద కుమార్తెపై అత్యాచారం చేసి, ఆమెను హత్య చేశాడు. ఆ కేసులో అతడి భార్య ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా నిందితుడికి జీవిత ఖైదు పడింది. కొన్నేళ్ల తర్వాత ఆ నిందితుడు పెరోల్‌పై బయటకు వచ్చి తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు పగతో భార్యను (చిన్న కూతురి కళ్ల ముందే) దారుణంగా హత్య చేశాడు. చిన్న కుమార్తె ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా అతడికి కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, ఆ నిందితుడు చిన్న కూతురిని చంపలేదనే కారణంతో సుప్రీంకోర్టు అతడి మరణశిక్షను కాస్త మళ్లీ జీవిత ఖైదుగా తగ్గించింది. అందుకే సుప్రీంకోర్టు క్షమించే గుణానికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిందే' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా పేర్కొన్నారు.

**విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్?ను పెంచాలి : సుప్రీంకోర్టు**

మరోవైపు, దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇటీవల కాలంలో జరిగిన అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని దిల్లీలో నేరాలను గుర్తించడం, నివారించే అవసరాన్ని వివరించింది. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని దిల్లీ పోలీసులు, రవాణా శాఖ, స్థానిక పరిపాలన యంత్రాంగానికి ఆదేశించింది. అలాగే ప్రజా రవాణా వాహనాల డ్రైవర్లు, సహాయకులను కఠినంగా తనిఖీ చేయాలని సూచించింది. అవసరమైన అనుమతులు లేకుండా పనిచేస్తున్న అనధికార మద్యం దుకాణాలు, సంస్థలను గుర్తించి చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను నవంబర్ 16కు వాయిదా వేసింది.

**'గుండాల గుండెల్లో వణుకు పుట్టాలి'**

కాగా, ఈ కేసు విచారణ సందర్భంగా మహిళలపై నేరాలకు సంబంధించి ఇటీవలే దేశ అత్యున్నత న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. నేరాలకు పాల్పడే గూండాల మనసుల్లో భయం సృష్టించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ముఖ్యంగా దిల్లీలోని కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో మహిళలకు భద్రత లేదనే భావన ఉందని పేర్కొంది. దిల్లీలో అసాంఘిక శక్తులు లైంగిక నేరాలకు పాల్పడకుండా నిరోధించడానికి కఠినమైన చర్యలు, మరింత పటిష్టమైన పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని దిల్లీ పోలీసులను కోరింది. మహిళలు, బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తులను నిరోధించడానికి దిల్లీలో మరింత కఠినమైన, పటిష్టమైన పోలీస్ వ్యూహం అవసరమని స్పష్టం చేసింది. దేశ రాజధాని నగరమైన దిల్లీలో నేరాలను అరికట్టడం అత్యవసరమని చెప్పింది. క్షేత్రస్థాయిలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేయాలని, నేరాలకు పాల్పడటానికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భావన నేరస్థుల్లో కలిగించాలని సూచించింది.

# బిజినెస్

## అమెజాన్‌లో మళ్లీ లేఆఫ్స్.. వెయ్యి మంది తొలగింపు.. మొత్తం 30 వేల మందిని తొలగించే యోచన..!




ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీగా ఉద్యోగులను తొలగించింది. ఈసారి ప్రపంచవ్యాప్తంగా వెయ్యిమందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటించింది. భారత్ అమెరికా యూకే సహా పలు దేశాల్లోని రిటైల్ బృందాలపై ఈ లేఆఫ్స్ ప్రభావం పడింది. రానున్న రోజుల్లో దాదాపు 30 వేల మంది ఉద్యోగులను తొలగించాలనే విస్తృత ప్రణాళికలో భాగంగానే ఈ తాజా ఉద్యోగుల కోతలు ఉన్నాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ-కామర్స్ వెబ్‌సైట్‌ను పర్యవేక్షించే 'స్టోర్స్' వ్యాపార విభాగానికి చెందిన ఉద్యోగులను తాజాగా తొలగించినట్లు రాయిటర్స్, బిజినెస్ ఇన్‌సైడర్ నివేదికలు పేర్కొన్నాయి. తమ ప్రాధాన్యతలను మెరుగ్గా చేరుకోవడానికి వీలుగా స్టోర్స్ బిజినెస్‌లో కొన్ని సర్దుబాట్లు చేశామని అమెజాన్ ప్రతినిధి ఒకరు రాయిటర్స్‌కు వివరించారు. అయితే ఎంతమందిని తొలగించారనే కచ్చితమైన సంఖ్యను కంపెనీ వెల్లడించలేదు. మరోవైపు కరోనా మహమ్మారి సమయంలో అవసరానికి మించి ఉద్యోగులను నియమించుకోవడమే ప్రస్తుత తొలగింపులకు కారణమని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అన్నారు. కరోనా సమయంలో ప్రజలు ఇళ్లకే పరిమితమై ఎక్కువగా ఆర్డర్లు చేశారని, అది తమకు చాలా ఒత్తిడితో కూడిన కాలమని, అందుకే అవసరానికి మించి ఉద్యోగులను తీసుకున్నామని 'ఫాక్స్ న్యూస్' కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బెజోస్ పేర్కొన్నారు. కాగా భారత్‌లో 'అమెజాన్ గ్రేట్ ఇండియన్' ఫెస్టివల్ సేల్.. ప్రపంచవ్యాప్తంగా 'ప్రైమ్ బిగ్ డీల్ డేస్' సేల్ ప్రారంభమైన తరుణంలోనే ఈ లేఆఫ్‌లు జరగడం గమనార్హం. మంగళవారం రోజున ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు కంపెనీ ఉన్నతాధికారులు సమాచారం అందించారు. దాంతో ప్రభావిత ఉద్యోగులు కంపెనీ అంతర్గత స్లాక్ ఛానెల్‌లో సెవరెన్స్ ప్యాకేజీ, నోటీస్ పీరియడ్, ఇతర అవకాశాలపై చర్చించుకున్నట్లు సమాచారం. ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ మరోవైపు అమెజాన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది.

## విమాన ప్రయాణికులకు షాక్.. ఫ్యూయల్ సర్‌ఛార్జీ పెంచేసిన ఎయిరిండియా

టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు షాకిచ్చాయి. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులపై ఫ్యూయల్ సర్‌ఛార్జీలను పెంచేశాయి. పెరిగిన ధరలు అక్టోబర్ 9 నుంచే అమల్లోకి రానున్నాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఎయిరిండియా ఈ నిర్ణయం తీసుకుంది. మరో విమానయాన సంస్థ ఇండిగో సర్‌ఛార్జీలను పెంచిన కొద్దిరోజులకే ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఏటీఎఫ్ ధరల పెరుగుదలతో నిర్వహణ వ్యయం భారీగా పెరిగిందని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. దూరాన్ని బట్టి దేశీయ విమానాలకు ఫ్యూయల్ సర్‌ఛార్జీ రూ.400 నుంచి రూ.1200 మేర పెంచుతున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ విమాన సర్వీసులకు 55 డాలర్ల నుంచి 215 డాలర్ల మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇండిగో సంస్థ దూరాన్ని బట్టి దేశీయ విమానాలకు రూ.100 నుంచి రూ.350 మేర సర్‌ఛార్జీ భారాన్ని మోపింది. ఆకాశ ఎయిర్ కూడా: మరో ప్రైవేటు విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్.. దేశీయ విమాన సర్వీసులకు ఫ్యూయల్ సర్‌ఛార్జీ విధానాన్ని తిరిగి తీసుకొచ్చింది. అంతర్జాతీయ విమాన సర్వీసులపై ప్రస్తుతం విధిస్తున్న సర్‌ఛార్జీని మరింత పెంచింది.

## యూపీఐ లావాదేవీలపై ఛార్జెస్ జనవరి నుంచి?.. త్వరలో అధికారికంగా స్పష్టతవచ్చే అవకాశం

యూపీఐ ద్వారా జరిగే రూ.2000పైన లావాదేవీలపై ప్రతిపాదించిన ఛార్జీల అమలును కొన్ని నెలలపాటు వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడు పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తున్నది. దీనిపై త్వరలోనే అధికారికంగా స్పష్టతవచ్చే అవకాశం ఉన్నది. రూ.2,000 కంటే ఎక్కువ విలువైన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలను అక్టోబర్ 15 నుంచి అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది. అయితే ఈ గడువును వచ్చే ఏడాది జనవరి వరకు పొడిగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఈ నిర్ణయంవల్ల పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను ఆధునికీకరించుకోవడానికి సమయం దొరుకుంది. అదేవిధంగా పండగల సీజన్‌లో వ్యాపారులపై అదనపు ఛార్జీల భారం పడకుండా ఉంటుంది. కాగా ఆరేళ్లకుపైగా ఎలాంటి రుసుము లేకుండా కొనసాగుతున్న యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఇది వినియోగ దారులకు ప్రత్యక్షంగా వర్తించదు. ఇది వ్యాపారులవైపు నుంచి చెల్లించాల్సిన ఇంటర్‌ఛేంజ్ రుసుము. ప్రస్తుతం దేశంలో 50 కోట్లకుపైగా యూపీఐ వినియోగదారులు ఉన్నారు. ఆగస్టు 2026 లోనే యూపీఐ ద్వారా రూ.29.82 లక్షల కోట్ల విలువైన 2,451 కోట్ల లావాదేవీలు జరిగాయంటే దీని




ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు. అక్టోబర్ 15 నుంచి ఛార్జీల అమలు మొదలుపెడితే అది దసరా, దీపావళి వంటి పండగల వేళ వినియోగదారుల కొనుగోళ్లపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కీలక సమయంలో రిటైల్ చెల్లింపులకు అంతరాయం కలుగకుండా చూడాలనేది ప్రధాన ఉద్దేశం. అదే సమయంలో ఈ అదనపు గడువులో పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను మెరుగుపరుచుకోవడానికి, ఛార్జీల భారాన్ని వినియోగదారులపై పడకుండా ఎలా సర్దుబాటు చేయాలో ప్రణాళిక రచించుకోవడానికి సమయం లభించనుంది.

## స్టాక్ మార్కెట్ భారీ పతనం.. ఒక్క రోజే రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి

భారత్ స్టాక్ మార్కెట్ గురువారం భారీగా పతనమైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 1,000 పాయింట్లకుపైగా నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 371 పాయింట్లు నష్టపోయింది. దీంతో ఇన్వెస్టర్లు ఈ ఒక్కరోజే దాదాపు రూ.11 లక్షల కోట్ల వరకు పోగొట్టుకున్నారు. ఆర్బీఐ రెపో రేట్ పెంపు, రూపాయి బలహీన పడటం, క్రూడాయిల్ ధర పెరగడం వంటివన్నీ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 72,668.00 పాయింట్ల వద్ద స్వల్ప లాభంతో ప్రారంభమైంది. తర్వాత 71,327.75 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. చివరకు 1,045.46 పాయింట్ల నష్టంతో 71,593.24 వద్ద ముగిసింది. 1.44 శాతం నష్టపోయింది. అలాగే, ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 371.25 పాయింట్ల (1.64 శాతం) నష్టంతో 22,231.80 వద్ద ముగిసింది. ఈ భారీ నష్టం కారణంగా బీఎస్ఈలో నమోదైన కంపెనీలు రూ.11.37 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇంతకుముందు రోజు మొత్తం మార్కెట్ విలువ రూ.4,72,35,273.39 కోట్లుగా ఉండగా, ఈ రోజు అది రూ.4,60,97,838.63 కోట్లకు తగ్గింది. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర పెరిగింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 4.25 శాతం పెరిగి, 104.46 డాలర్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పడిపోయింది. డాలర్‌తో రూపాయి మారక విలువ 96.78కి చేరింది. గత మే నెలలో అత్యంత కనిష్ట స్థాయి 96.69. గురువారం దీనికి దగ్గరగా రూపాయి విలువ పడిపోయింది. మరోవైపు యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీల పెంపును కేంద్రం



వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ నెలలో అమలు కావాల్సిన ఛార్జీలు వచ్చే జనవరి వరకు వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

## ఐపీఎల్‌తో మరోసారి పోటీపడనున్న పాకిస్తాన్ సూపర్ లీగ్

పాకిస్తాన్ సూపర్ లీగ్ మరోసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో పోటీపడనుంది. ఐపీఎల్ జరిగే సమయంలోనే మరోసారి పీఎస్ఎల్‌ను ప్లాన్ చేశారు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధికారులు. గతేడాది కూడా ఇలాంటి పరిస్థితే ఏర్పడింది. దీంతో కొంతమంది విదేశీ ఆటగాళ్లు పీఎస్ఎల్ ఒప్పందాల నుంచి తప్పుకుని ఐపీఎల్‌లో చేరారు. ఈ చేదు అనుభవం చవిచూశాక కూడా పీఎస్ఎల్ ఐపీఎల్‌తో ఢీకొట్టేందుకు ప్రణాళిక సిద్దం చేసింది. పీఎస్ఎల్ 2027 సీజన్‌కు సంబంధించిన తేదీలను లీగ్ నిర్వాహకులు ఇవాళ ప్రకటించారు. ఈ టోర్నీలో వచ్చే ఏడాది మార్చి 18 నుంచి మే 2 వరకు జరగనుంది. మరోవైపు ఐపీఎల్ 2027 సీజన్‌కు సంబంధించి తేదీలు ఖరారు కానప్పటికీ.. ఇంచుమించు పీఎస్ఎల్ జరిగే సమయంలోనే ఐపీఎల్ కూడా జరుగుతుంది. ప్రస్తుతమున్న సమాచారం? ప్రకారం ఐపీఎల్ 2027 మార్చి మధ్యలో మొదలవుతుంది. ఐపీఎల్, పీఎస్ఎల్ మరోసారి క్లాష్ కానున్న నేపథ్యంలో మరోసారి విదేశీ ఆటగాళ్ల కోసం రెండు లీగ్‌ల మధ్య పోటీ తప్పకపోవచ్చు. గత సీజన్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్‌కు డైరెక్ట్ సైనింగ్‌గా ఎంపికైన స్పెన్సర్ జాన్సన్.. వ్యక్తిగత కారణాలు సాకుగా చూపి పీఎస్ఎల్ నుంచి వైదొలిగి చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరాడు. శ్రీలంక ఆటగాడు దసున్ షనక లాహోర్ ఖలందర్స్ డీల్‌ను




కాదనుకొని రాజస్తాన్ రాయల్స్‌లో చేరాడు. బ్లెస్సింగ్ ముజారబాని ఇస్లామాబాద్ యునైటెడ్‌తో ఒప్పందం రద్దు చేసుకొని కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. దీంతో ముజారబానిపై ప్రూూ రెండేళ్ల నిషేధం విధించింది.

## విండీస్‌తో రెండో టీ20కి ముందు వైభవ్ విధ్వంసం

విండీస్‌తో రేపు జరుగబోయే రెండో టీ20కి ముందు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ జట్టు మేనేజ్‌మెంట్‌కు స్ట్రాంగ్ మెసేజ్ పంపాడు. నెట్స్‌లో అతడు భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. అలవోకగా బౌండరీలు, సిక్సర్లు బాదాడు. జట్టు సమీకరణల వల్ల వైభవ్‌కు అవకాశాలు రాని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైభవ్ తనలోని విధ్వంసకర కోణాన్ని మేనేజ్‌మెంట్‌కు మరోసారి గుర్తు చేశాడు. నెట్స్‌లో పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ కూడా చెలరేగిపోయాడు. వైభవ్‌తో పోటీపడి మరీ షాట్లు ఆడాడు. వీరిద్దరి బ్యాటింగ్ విన్యాసాలు చూసి పోలీసులు, ప్రేక్షకులు, మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, రెండో టీ20 రాంచీ వేదికగా జరుగనుంది. ఇది ఇషాన్ కిషన్‌కు సొంత మైదానం. రేపటి మ్యాచ్‌లో ఇషాన్ ప్రదర్శన కోసం? స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే, రేపటి మ్యాచ్‌లో భారత్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగవచ్చు. ఇదే జరిగితే వైభవ్ సూర్యవంశీకి మరోసారి నిరాశ తప్పదు. మేనేజ్‌మెంట్ సంజూ శాంసన్‌పై విశ్వాసాన్ని కొనసాగించినంత కాలం వైభవ్‌ది ఇదే పరిస్థితి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతుంది.



లక్నో వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో తొలి టీ20 శతకంతో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు.

# స్పోర్ట్స్

## నా ఇంటర్వ్యూకు గంగూలీ హాజరు కాకపోవడం తీవ్రంగా బాధించింది



ఇంటర్నెట్ డెస్క్: తనను భారత క్రికెట్ జట్టుకు డైరక్టర్‌గా తప్పించడం సరిగా అనిపించలేదని రవిశాస్త్రి తెలిపారు. 2016లో తనను కాదని అనిల్ కుంబ్లేను ప్రధాన కోచ్‌గా నియమించారని.. తన ఇంటర్వ్యూకు గంగూలీ హాజరు కాకపోవడం మరింత బాధించిందని గుర్తు చేసుకున్నారు. 2014లో టీమ్‌ఇండియాకు రవిశాస్త్రి డైరక్టర్ ఆఫ్ క్రికెట్ పదవిలో ఉన్నారు. రెండేళ్ల తర్వాత ఆ పదవిని బీసీసీఐ తీసేసింది. ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేయాలని రవిశాస్త్రకి సూచించింది. సౌరభ్ గంగూలీ, సచిన్ తెందుల్కర్, వీవీఎస్ లక్ష్మణ్‌తో కూడిన క్రికెట్ సలహా మండలి చివరి క్షణంలో రవిశాస్త్రిని కాదని కుంబ్లేను ఎంపిక చేసింది. "నేను డైరక్టర్‌గా ఉన్నా. రెండేళ్ల తర్వాత బోర్డు సభ్యులు వచ్చి ఆ పదవిని రద్దుచేస్తున్నాం.. హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయమని చెప్పింది. నన్ను బయటకు పంపించేందుకు మరో కారణం ఉందని అనిపించింది. ఆ నిర్ణయం నన్ను చాలా బాధించింది. జట్టు కోసం నా శాయశక్తులా కృషి చేశా. నన్ను ఇంటర్వ్యూ చేసేందుకూ గంగూలీ (ాశీబతీఖఇ +ఖఅస్త్రబశ్రీఎ) గైర్హాజరు కావడం మరింత బాధపెట్టింది" అని రవిశాస్త్రి తెలిపారు.

**మళ్లీ వచ్చేశా..**

"నా వ్యాఖ్యాత పాత్రను పోషించేందుకు వెళ్లిపోయా. ఆటతోనే మమేకమై ఉన్నా. దాదాపు ఏడాదిన్నరపాటు మంచి అనుభవం సంపాదించా. ఎన్నో పాఠాలను నేర్చుకున్నా. ప్రధాన కోచ్‌గా భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చా. ఆటగాళ్లు ఎలా ఆలోచిస్తున్నారనేది అర్థం చేసుకున్నా. జీవితంలో ఇలాంటి ఒడుదొడుకులు సహజమే. వాటన్నింటినీ ఎదుర్కొని ముందుకు సాగా. అవకాశం అందిపుచ్చుకున్నా" అని రవిశాస్త్రి తెలిపారు. కెప్టెన్ విరాట్ కోహ్లీ - రవిశాస్త్రి ద్వయం హయాంలో భారత్ (ఎఖఎ ×అఎఖ) విదేశాల్లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

# 'మహమ్మారి' మంతనాలు!

ఈ ఏడాది సెప్టెంబర్ 25న న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి ఉన్నత స్థాయి సమావేశం.. మహమ్మారుల నివారణ, సన్నద్ధత, ప్రతిస్పందనపై ఒక రాజకీయ ప్రకటనను చర్చించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నేతృత్వంలో రూపుదిద్దుకుంటున్న 'మహమ్మారి ఒప్పందం' (పాండెమిక్ అగ్రిమెంట్) చుట్టూ ఏర్పడుతున్న ప్రపంచ న్యాయ వ్యవస్థలో ఈ ప్రకటన ఒక భాగం. 2025 మేలో ప్రపంచ ఆరోగ్య సభ ఈ ఒప్పందాన్ని.. భారత్ సహా 124 సభ్యదేశాల మద్దతుతో ఆమోదించింది. అయితే ఒప్పందం సంతకాలకు, ధృవీకరణకు నోచుకోలేదు, ఎందుకంటే 'వ్యాధికారక జీవుల అందుబాటు, ప్రయోజనాల పంపిణీ' (పాథోజెన్ యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్, పీఏబీఎస్) అనుబంధంపై చర్చలు ముగియలేదు. మహమ్మారి సమయంలో అల్ప, మధ్యాదాయ దేశాలకు టీకాలు, మందులు, చికిత్సా సాధనాల్లో న్యాయమైన వాటా దక్కేలా చేయడమే ఈ వ్యవస్థ లక్ష్యం. ఈ అనుబంధం డబ్ల్యూహెచ్ఓ సభ్యదేశాల ఆమోదం పొందాకే ఒప్పందం సంతకాలకు తెరుచుకుంటుంది, 60 దేశాలు ధృవీకరించాకే అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే జరిగిన న్యూయార్క్ సమావేశం, ఏకాభిప్రాయ ప్రకటన లేకుండానే ముగిసింది. ప్రకటన పాఠాన్ని పూర్తిగా సమర్థించలేమని అమెరికా స్పష్టం చేసింది. పీఏబీఎస్ వ్యవస్థను, మహమ్మారిని ప్రకటించడంలో డబ్ల్యూహెచ్ఓ పాత్రను తన జాతీయ ప్రయోజనాలకు సవాలుగా పరిగణించింది. ఈ ఏడాది జనవరిలోనే అమెరికా డబ్ల్యూహెచ్ఓ నుంచి అధికారికంగా వైదొలిగిందన్నది గుర్తుంచుకోవాలి. అసలు మహమ్మారి ఒప్పందాన్నే సమర్థించని ఇటలీ సైతం ఈ పాఠాన్ని తిరస్కరించింది. చివరికి ముసాయిదా ప్రకటనను ఈ ఏడాది డిసెంబర్‌లో సమావేశాలు ముగిసేలోపు పరిశీలన, అవసరమైతే ఓటింగ్ కోసం సర్వసభ్య సభకే తిరిగి పంపారు.

ఈ సంక్లిష్ట వాతావరణంలో భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ ఈ సమావేశంలో భారత్ తరఫున ప్రసంగిస్తూ, మహమ్మారి సన్నద్ధత అనేది దేశీయ ఆరోగ్య వ్యవస్థలు, అభివృద్ధి ప్రణాళికలు, స్వదేశీ నిధుల్లో పాతుకుపోవాలని, అంతర్జాతీయ సహాయం ప్రతి దేశపు సొంత బాధ్యతలకు తోడ్పడేదిగా మాత్రమే ఉండాలని చెప్పారు. సమానత్వం, ప్రపంచ సంఘీభావం ఈ ప్రయత్నాలకు కేంద్ర బిందువులని కూడా నొక్కిచెప్పారు. భారత్ రెండు సూత్రాలను ముందుకు తెచ్చింది: మొదటిది, మందులు, టీకాలు, చికిత్సా సాధనాలు అందరికీ సమానంగా అందడం, డిజిటల్ మౌలిక సదుపాయాల వంటి ప్రపంచ ప్రజోపయోగ వస్తువుల సృష్టి. రెండోది, జాతీయ సార్వభౌమత్వానికి గౌరవం, అంటే ప్రపంచ విధాన చర్యలను తమ తమ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించే అధికారం సభ్యదేశాలదే అన్న వైఖరి. అదే సమయంలో, ఈ ప్రకటన ఇంకా ముగియని పీఏబీఎస్ చర్చల ఫలితాన్ని ముందే నిర్ణయించకూడదని కూడా భారత్ హెచ్చరించింది. ఈ చర్చల్లో అసలు చీలిక రేఖలు గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ మధ్యే ఉన్నాయి. ఆఫ్రికా దేశాలు, మనుషులు, జంతువులు, పర్యావరణం కలిసే చోట (ఇదే మహమ్మారి వ్యాప్తికి ప్రధాన మూలం) పర్యవేక్షణ బాధ్యతలను, తగిన నిధుల హామీ లేకుండా అంగీకరించవు. ఆ నిధులు సమకూర్చడానికి గ్లోబల్ నార్త్ సిద్ధంగా లేదు. అదేవిధంగా, సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై నిర్బంధ లక్ష్యాలను ధనిక దేశాలు ఒప్పుకోవడం లేదు. భారత్ ఈ రెండు శిబిరాల మధ్య సేతువుగా వ్యవహరించడానికి మంచి స్థితిలో ఉంది.

భారత్ ముందున్న మార్గాలు మూడు. మొదటిది, ఒప్పందంలోని సాంకేతిక అంశాలైన వన్ హెల్త్, వ్యాధి పర్యవేక్షణ, ఆరోగ్య సిబ్బంది బలోపేతం వంటి వాటిలో గ్లోబల్ సౌత్ దేశాలతో నమ్మకాన్ని పెంపొందించుకోవడం, జాతీయ సార్వభౌమత్వ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాల భాండాగారాన్ని సృష్టించుకోవడం. రెండోది, ఇప్పటికే ఉన్న ప్రపంచ రాజకీయ వేదికల్లో తన నాయకత్వ పాత్రను వినియోగించుకోవడం. ఉదాహరణకు, 2027 చివర్లో బ్రిటన్ జీ-20 అధ్యక్షతలో జరిగే 'హెచ్20' శిఖరాగ్ర సదస్సులో మహమ్మారి సన్నద్ధత ప్రధాన అజెండాల్లో ఒకటి. ఈ ఏడాది యూరోపియన్ యూనియన్ ప్రారంభించిన 'పార్టనర్స్ ఫర్ మల్టిలేటరలిజం' మరో వేదిక, ఇందులో భారత్ సహ-ప్రాయోజకుల్లో ఒకటి. మూడోది, పీఏబీఎస్ తర్వాతి దశలో గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహించేలా, దేశీయ విధాన, నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం. ప్రపంచ నాయకత్వం ఎప్పుడూ దేశీయ బలాలపైనే ఆధారపడుతుంది. జీవ పదార్థాల అందుబాటు, ప్రయోజనాల పంపిణీపై భారత్ తన జాతీయ విధానాలను అత్యున్నత సమానత్వ ప్రమాణాలతో రూపొందించుకుంటేనే, అంతర్జాతీయ స్థాయిలో అదే ప్రమాణాన్ని డిమాండ్ చేయగలదు.

ఈ సమానత్వ ఆధారిత ప్రపంచ వ్యవస్థ భారత్ బాధ్యత మాత్రమే కాదు, తన స్వీయ ప్రయోజనం కూడా. భారత్ 'ప్రపంచ ఔషధశాల' -పరిమాణం ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద టీకా తయారీ వాటాల్లో ఒకటి దాని చేతిలో ఉంది. అయినప్పటికీ, భారత్ తయారుచేసే టీకాల పేటెంట్లు అంతర్జాతీయ ఔషధ సంస్థల చేతుల్లో ఉన్నాయి, ఔషధాల ముడి పదార్థాలైన యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రిడియెంట్స్ కోసం మనం దిగుమతులపై ఆధారపడుతున్నాం. అధిక ప్రమాణాల రక్షణ దుస్తులు, వైద్య పరికరాల తయారీని బలోపేతం చేయడానికి కూడా గ్లోబల్ నార్త్ సాంకేతికత అవసరం. భారత ఆరోగ్య వ్యవస్థ ఖండ స్థాయిది. డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలు, ప్రయోగశాల నెట్‌వర్క్‌లు, వన్ హెల్త్ రంగాల్లో భారత్ చేపట్టిన చర్యలు ప్రపంచ ప్రజోపయోగ వస్తువులుగా విలువైనవని ఆరోగ్య కార్యదర్శి ఐరాస వేదికపై చెప్పారు. కోవిడ్ సమయంలో టీకాల పంపిణీలో ధనిక, పేద దేశాల మధ్య కనిపించిన అంతరాలను మనం మరిచిపోకూడదు. వాటిని పునరావృతం కాకుండా చూడాలంటే, పీఏబీఎస్ చర్చల్లో భారత్ క్రియాశీల పాత్ర పోషించాలి. సమతుల్యతతో కలిసి ముందుకెళ్లగలవని ఆచరణలో చూపడమే భారత్ ముందున్న అసలు పరీక్ష. ఈ చర్చల్లో జాప్యం, అమెరికా వంటి శక్తిమంతమైన దేశాల వైఖరి, ఏకాభిప్రాయ లోపంవల్ల తదుపరి మహమ్మారి ముంచుకొచ్చేలోపు ఈ వ్యవస్థ సిద్ధం కాకపోతే, నష్టం మళ్లీ పేద దేశాలే ఎక్కువగా భరించాల్సి వస్తుంది. మహమ్మారి ఒప్పందాల కోసం వేచి ఉండదు, కాబట్టి "ప్రపంచ సంఘీభావం చర్యల్లో కనిపించాలి" అని భారత్ చెప్పిన మాటలను, ముందుగా భారత్ తానే ఆచరణలో చూపించాలి!

## పనికొచ్చే పలుకు



# రోలర్ కోస్టర్ ఎందుకంత థ్రిల్లింగ్?

"సీన్ ఆఫ్.." ఇలాంటి మాట ఎప్పుడైనా అనుకున్నారా? ఇంటర్వ్యూలో రిజెక్ట్ అయ్యారు. ఇన్‌స్టాలో పెట్టిన రీల్‌కి ఇరవై వ్యూస్ కూడా రాలేదు. చిన్నగా మొదలుపెట్టిన బిజినెస్ నష్టాల్లోకి జారింది. ఇష్టపడిన వ్యక్తి "మనం ఫ్రెండ్స్‌గానే ఉందాం" అని చెప్పేశారు. అప్పుడు మనసు చెప్పే మాట ఒక్కటే: "ఇక చాలు, ఇది నాకు సెట్ కాదు". కానీ ఒక్క విషయం గుర్తుంచుకోండి: జీవితం ఒక పెద్ద రోలర్ కోస్టర్‌లాంటిది. కింద పడటం భాగమే, ఆగిపోవడం ఆప్షన్ కాదు.

రోలర్ కోస్టర్ ఎక్కినప్పుడు ఒక సీన్ గుర్తు తెచ్చుకోండి. ట్రాక్ నెమ్మదిగా పైకి వెళ్తుంది, గుండె వేగంగా కొట్టుకుంటుంది, ఆ తర్వాత ఒక్కసారిగా కిందకు దూసుకెళ్తుంది. అరుస్తారు, భయపడతారు. కానీ ఎవరైనా ఆ కిందకు వెళ్లే క్షణంలో రైడ్ దిగిపోతారా? లేదు. ఎందుకంటే, ఆ పతనం తర్వాతే అసలైన వేగం వస్తుంది, తర్వాతి ఎత్తుకు తీసుకెళ్లే శక్తి వస్తుంది. జీవితమూ అంతే. పడిపోవడం అంటే రైడ్ అయిపోయినట్టు కాదు, అది కేవలం ట్రాక్‌లో ఒక భాగం.

రీస్టార్ట్ చేయడం ఒక స్కిల్

తిరస్కరణ ఎదురైనప్పుడు మళ్లీ ప్రయత్నించడం, వ్యాపారం దెబ్బతిన్నప్పుడు మళ్లీ నిర్మించడం, మనసు విరిగినప్పుడు మళ్లీ ప్రేమించడం -ఇవన్నీ చెప్పడానికి సులువే, చేయడం కష్టం. కానీ ఇది ఒక స్కిల్. ఎంత ఎక్కువ ప్రాక్టీస్ చేస్తే, అంత సులువవుతుంది. గేమ్స్ ఆడేవాళ్లకు ఇది బాగా తెలుసు: ఒక లెవెల్‌లో ఓడిపోతే, ఎవరైనా గేమ్ డిలీట్ చేస్తారా? చేయరు, మళ్లీ ట్రై చేస్తారు, ఈసారి ఎక్కడ తప్పు జరిగిందో గుర్తు పెట్టుకుని ఆడతారు. ప్రతి "గేమ్ ఓవర్" తర్వాత మీ స్కిల్ కొంచెం పెరుగుతుంది. నిజజీవితంలోనూ అంతే: ప్రతి తిరస్కరణ, ప్రతి నష్టం మీకు ఒక కొత్త పాఠాన్ని ఇస్తాయి.

ఇది లైఫ్‌స్టయిల్‌ను ఎలా మారుస్తుంది?

ఈ ఆలోచనను అలవర్చుకుంటే, మీ రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు కనిపిస్తాయి. మొదటిది, మీరు రిస్క్ తీసుకోవడానికి భయపడరు. ఎందుకంటే, పడిపోయినా మళ్లీ లేవగలనన్న నమ్మకం ఉంటుంది కాబట్టి కొత్త ఉద్యోగాలకు అప్లై చేయడం, కొత్త ప్రాజెక్ట్ మొదలుపెట్టడం, మనసులో మాట చెప్పడం వంటి వాటికి ముందుకొస్తారు. రెండోది, ఓటమిని గుర్తింపుగా చూడరు. "నేను ఫెయిల్ అయ్యాను" బదులు, "ఈ ప్రయత్నం ఫెయిల్ అయింది" అని చూడగలుగుతారు, ఈ చిన్న తేడా మీ ఆత్మవిశ్వాసాన్ని కాపాడుతుంది. మూడోది, ఒత్తిడి తగ్గుతుంది, ఎందుకంటే ప్రతి వైఫల్యం ప్రపంచం ముగింపు కాదనే ధైర్యం మీకు ఉంటుంది. నాల్గోది, ఇతరులు కష్టాల్లో ఉన్నప్పుడు మీరు వారికి మంచి తోడుగా నిలబడగలరు, ఎందుకంటే "ఇది కూడా దాటిపోతుంది" అని మీకు తెలుసు.

దీనికి పెద్ద ప్లాన్ అవసరం లేదు. తదుపరిసారి మీకు ఏదైనా రిజెక్షన్ లేదా వైఫల్యం ఎదురైతే, ఒక్క రోజు బాధపడండి, అది సహజమే. కానీ మరుసటి రోజు, "ఇందులో నేను నేర్చుకున్నది ఏంటి?" అని ఒక్క వాక్యంలో రాసుకోండి. తర్వాత చిన్న అడుగు వేయండి: మరో ఇంటర్వ్యూకు అప్లై చేయండి, మరో రీల్ పోస్ట్ చేయండి, బిజినెస్‌లో ఒక చిన్న మార్పు చేయండి. ఎంత చిన్నదైనా, కదలిక ముఖ్యం. స్నేహితులతో మీ ఓటములను పంచుకోండి, ఎందుకంటే ఇతరుల కథలు వింటే, మీరు ఒంటరివారు కాదని అర్థమవుతుంది.

రోలర్ కోస్టర్‌లో ఎత్తుపల్లాలు ఉండటమే దాన్ని నిజమైన రైడ్‌గా మారుస్తుంది. నేరుగా వెళ్లే ట్రాక్ ఎవరికీ థ్రిల్ ఇవ్వదు. జీవితమూ అంతే. కాబట్టి కింద పడినప్పుడు సిగ్గు పడకండి, ఆగిపోకండి. కాసేపు ఊపిరి పీల్చుకోండి, ఆ తర్వాత మళ్లీ లేచి, మళ్లీ ప్రయత్నించండి, మళ్లీ నిర్మించండి, మళ్లీ ప్రేమించండి. ఎందుకంటే, ఈ రైడ్‌లో గెలిచేది ఎప్పుడూ పడని వాడు కాదు, ప్రతిసారీ లేచేవాడే!

# ముంచుకొస్తున్న ఆకలి ముప్పు!



"ప్రపంచం నాలుగు 'ఎఫ్'ల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆహారం (ఫుడ్), ఎరువులు (ఫర్టిలైజర్), ఇంధనం (ఫ్యూయల్), ఆర్థిక వనరులు (ఫైనాన్స్)" భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ నెలలో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదికగా, తర్వాత న్యూయార్క్‌లోని ఆసియా సొసైటీ కార్యక్రమంలో ఈ మాటలను పదేపదే చెప్పారు. ధాన్యం రవాణాకు అడ్డంకులు, ఎరువుల తీవ్ర కొరత, బలపడుతున్న 'సూపర్ ఎల్ నినో' కలిసి రాబోయే నెలల్లో ఒక పెద్ద ఆహార సంక్షోభానికి దారితీయొచ్చని హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్-గల్ఫ్ ఘర్షణ కేవలం ఆ ప్రాంతాలకే పరిమితం కాకుండా, ఇంధనం, ధాన్యం, ఎరువులు, ఆర్థిక వనరుల సరఫరాలను ప్రపంచమంతటా ఒత్తిడికి గురిచేస్తున్నాయన్నది జైశంకర్ విశ్లేషణ. ఇది కేవలం దౌత్యవేత్త మాటలే కాదు, గణాంకాలూ ఇదే దిశను చూపుతున్నాయి. ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ అక్టోబర్ 2న విడుదల చేసిన నివేదిక ప్రకారం, ప్రపంచ ఆహార ధరల సూచీ సెప్టెంబర్‌లో 136 పాయింట్లకు చేరి, వరుసగా మూడో నెలా పెరిగింది. ఇది 2022 నవంబర్ తర్వాత అత్యధిక స్థాయి, ఏడాది క్రితంతో పోలిస్తే 5.8 శాతం ఎక్కువ. ఇందులో ధాన్యాల సూచీ ఒక్క నెలలోనే 5.1 శాతం, ఏడాదిలో 17.2 శాతం పెరిగింది. గోధుమ ధరలు 6.3 శాతం పెరిగి 2023 ఆగస్టు తర్వాత గరిష్ఠస్థాయికి చేరగా, మొక్కజొన్న ధరలు మూడేళ్లకు పైగా కాలంలో అత్యధిక స్థాయికి చేరాయి. నల్ల సముద్ర ప్రాంతంలో రవాణా అవాంతరాలు, హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలపై అనిశ్చితి, అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణం ఈ పెరుగుదలకు కారణాలుగా ఎఫ్ఏఓ పేర్కొంది.

అయితే, ఈ పరిస్థితిని సరైన నిష్పత్తిలో అర్థం చేసుకోవడం ముఖ్యం. ప్రపంచంలో ఇప్పటికిప్పుడు ఆహార కొరత ఏర్పడిందని చెప్పడం సరికాదు. ఎఫ్ఏఓ అంచనా ప్రకారం 2026లో ప్రపంచ ధాన్యం ఉత్పత్తి 297.9 కోట్ల టన్నులు -గత ఏడాది రికార్డు స్థాయికంటే 2.1 శాతం తక్కువ అయినా, చరిత్రలో రెండో అతిపెద్ద పంట అది. ధాన్యం నిల్వలు సాధారణంగా స్థిరంగానే ఉన్నాయి. ఇంకా, ఎరువుల విషయంలో కొంత ఊరటనిచ్చే సంకేతాలూ ఉన్నాయి: ఏప్రిల్‌లో టన్నుకు 935 నుంచి 959 డాలర్లు పలికిన యూరియాను, భారత్ తాజా టెండర్‌లో టన్నుకు 390 డాలర్లకే కొనుగోలు చేయగలిగింది. చైనా ఎగుమతి మార్కెట్‌లోకి తిరిగి రావడం, హర్మూజ్ చర్చల్లో పురోగతి సంకేతాలు ఇందుకు కారణమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అంటే, ఇది నిల్వలు అడుగంటిన సంక్షోభం కాదు, ఇది రవాణా, ధరలు, చెల్లింపు సామర్థ్యానికి సంబంధించిన సంక్షోభం. కానీ ఈ తేడా ఎంత ముఖ్యమైనదో అంతే ప్రమాదకరమైనది కూడా. ఆహారం ప్రపంచంలో ఎక్కడో ఉన్నా, అది అవసరమైనవారికి అందకపోతే, లేదా కొనలేనంత ఖరీదైతే, ఫలితం ఆకలే! ఇదే 'ఫోర్ ఎఫ్' ఉచ్చు: ఇంధనం ఖరీదైతే సరకు రవాణా ఖర్చు పెరుగుతుంది. ఎరువులు ఖరీదైతే లేదా కొరత అయితే వచ్చే పంట దిగుబడి తగ్గుతుంది. ఆర్థిక వనరులు కొరవడితే పేద దేశాలు ఆహారాన్ని దిగుమతి చేసుకోలేవు. ఈ నాలుగూ ఒకదాన్నొకటి మరింత తీవ్రం చేస్తాయి. హర్మూజ్ జలసంధి సాధారణంగా అంతర్జాతీయంగా వ్యాపారమయ్యే ఎరువుల్లో సుమారు 30 శాతాన్ని, పర్షియన్ గల్ఫ్ ప్రాంతం ప్రపంచ యూరియా వాణిజ్యంలో మూడోవంతు అందిస్తున్నాయి, కాబట్టి అక్కడ అంతరాయం కలిగితే ప్రభావం ప్రపంచమంతటా పొలాల్లో కనిపిస్తుంది. మరోవైపు, రష్యా ప్రపంచంలోనే అతిపెద్ద గోధుమ ఎగుమతిదారు కావడంతో, ఆ దేశ ఎగుమతి మౌలిక సదుపాయాలకు ఎలాంటి అంతరాయం కలిగినా అంతర్జాతీయ కొనుగోలుదారులు తీవ్రంగా ప్రభావితమవుతారు. ఈ ఒత్తిడిని ఎక్కువగా భరించేది, ఆహార దిగుమతులపై ఆధారపడిన అల్పాదాయ దేశాలు, అప్పుల భారంతో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలే. వీటికి ఒక షాక్‌ను తట్టుకునే సామర్థ్యం అప్పటికే తక్కువగా ఉంది, ఇప్పుడు ఒకేసారి నాలుగు షాక్‌లు తగులుతున్నాయి.

ఈ సంక్షోభంలో భారత్ పాత్ర, బాధ్యత రెండూ కీలకమైనవి. జైశంకర్ హెచ్చరికను భారత్ కేవలం ప్రపంచం కోసం చేసిన హెచ్చరికగా కాక, తన స్వీయ హెచ్చరికగా కూడా తీసుకోవాలి. ఎందుకంటే మన పరిస్థితి అంత సురక్షితంగా లేదు. ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే 13 శాతం తక్కువతో ముగిశాయి. 2015 తర్వాత ఇది అత్యంత తీవ్రమైన లోటు. కర్ణాటక, మహారాష్ట్రల్లో వందల తాలూకాల్లో కరవు ప్రకటించారు. పైగా, అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ ఎల్ నినో మరింత బలపడి, దేశంలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఇది రబీ పంటలకు కీలకమైన నేల తేమను, జలాశయాల నిల్వలను ప్రమాదంలో పడేస్తుంది. ఎల్ నినో సంవత్సరాల్లో బియ్యం దిగుబడి సాధారణంగా 1 నుంచి 1.5 శాతం తగ్గుతుందని ఎఫ్ఏఓ గుర్తుచేసింది. ప్రపంచ చక్కెర ధరలు పెరగడానికి భారత్‌లో పంట అవకాశాలపై ఆందోళన కూడా ఒక కారణమని ఎఫ్ఏఓ పేర్కొంది. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు, కాబట్టి మన విధాన నిర్ణయాలు ప్రపంచ ధరలను ప్రభావితం చేస్తాయి. 2023లో బియ్యం ఎగుమతులపై విధించిన ఆంక్షలు అంతర్జాతీయ మార్కెట్లలో ఎంత కలకలం రేపాయో మనకు తెలుసు. ఎరువుల విషయంలోనూ భారత్ దిగుమతులపై గణనీయంగా ఆధారపడుతుంది, కాబట్టి ప్రపంచ కొరత మన రబీ సీజన్‌పై నేరుగా ప్రభావం చూపగలదు. ఈ సందర్భంలో ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు స్పష్టమే. మొదటిది, రబీ సీజన్‌కు అవసరమైన ఎరువుల నిల్వలను ముందే సమకూర్చుకోవడం, ధరలు తగ్గిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని దిగుమతి ఒప్పందాలు కుదుర్చుకోవడం. రెండోది, ఆహార నిల్వలు, ఉచిత ధాన్యం వంటి సామాజిక భద్రతా పథకాలకు అవసరమైన ధాన్యాన్ని కాపాడుకుంటూ, ఎగుమతి విధానాలను జాగ్రత్తగా నిర్వహించడం, అదే సమయంలో అనవసరమైన ఆంక్షలతో అంతర్జాతీయ మార్కెట్లను అస్థిరపరచకుండా చూడటం. మూడోది, వర్షపాత లోటు ప్రభావిత ప్రాంతాల రైతులకు సకాలంలో పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చూడటం, చిన్న, మధ్య తరహా నీటి వనరులను నింపడం. నాల్గోది, ఆహార ధరల పెరుగుదల ద్రవ్యోల్బణంలోకి వ్యాపించకుండా, సామాన్యుడి వంటింటి ఖర్చుపై భారం పడకుండా మార్కెట్ పర్యవేక్షణ బలోపేతం చేయడం. ఇదే సమయంలో, ప్రపంచ వేదికపై గ్లోబల్ సౌత్ గళంగా భారత్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ముఖ్యమైనవే: నల్ల సముద్రం ధాన్యం కారిడార్, హర్మూజ్ మార్గం వంటి కీలక రవాణా మార్గాల భద్రత కోసం ఒత్తిడి తేవడం, పేద దేశాలకు ఆహారం, ఎరువులు అందేలా సహకారం పెంచడం, తన సొంత అనుభవాలను పంచుకోవడం. సంక్షోభాలు తరచూ అకస్మాత్తుగా విరుచుకుపడవు, అవి సంకేతాలు ఇస్తూనే వస్తాయి. ఇప్పుడు ఆ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి: ధరలు పెరుగుతున్నాయి, రవాణా మార్గాలు అస్థిరంగా ఉన్నాయి. వాతావరణం ప్రతికూలంగా మారుతోంది. వీటిని విస్మరించి, సంక్షోభం పూర్తిగా ముంచుకొచ్చాకే మేల్కొంటే, ఆ మూల్యం ఆకలితో, ధరల మంటతో, పేదవాడి కంచంలో చెల్లించాల్సి వస్తుంది. అందుకే, ఇప్పుడే ప్రణాళిక వేసుకోవడం, సహకారంతో ముందుకెళ్లడం, ఆహార భద్రతను జాతీయ ప్రాధాన్యతగా చూడటం అత్యవసరం. ■



ఒక కుర్రాడు ఏడాదిపాటు రోజూ రెండు గంటలు ఎక్సెల్ నేర్చుకుని, తాను నేర్చుకున్నది చిన్న వీడియోలుగా పోస్ట్ చేస్తూ వచ్చాడు. మొదట పదిమంది కూడా చూడలేదు, కానీ ఏడాది చివరికి ఆ వీడియోలే అతనికి ఫ్రీలాన్స్ క్లయింట్లను, కొత్త ఉద్యోగాన్ని తెచ్చిపెట్టాయి. పదేళ్లు నేర్చుకునే ఓపిక అందరికీ ఉండదు, కానీ ఒక్క ఏడాది కచ్చితంగా అందరికీ సాధ్యమే. ఇప్పుడు ఆ ఒక్క ఏడాదిని ఇచ్చే వారే, రేపటి సంవత్సరాలను తమ చేతుల్లోకి తీసుకుంటారు. సరైన ఫలితం వచ్చే వరకు ప్రయత్నిస్తూనే ఉండండి. ఈ ఒక్క ఏడాది పట్టుదల మీ జీవితాన్నే మార్చేస్తుంది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# సూట్‌కేసులో మొసలి తల



మియామీ నుంచి ఇస్తాంబుల్ మీదుగా ఇటలీలోని టురిన్ విమానాశ్రయంలో దిగిన ఒక ప్రయాణికుడు, బ్యాగులో ఏకంగా ఎండబెట్టిన మొసలి తలను కాగితంలో చుట్టి తీసుకొచ్చాడు! తనిఖీల్లో అది బయటపడగానే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రక్షిత జాతికి చెందిన జీవి అవశేషాన్ని, అవసరమైన సర్టిఫికెట్ లేదా లైసెన్స్ లేకుండా దిగుమతి చేసినందుకు 'గార్డియా డి ఫినాంజా' అతడిపై ఫిర్యాదు నమోదు చేసింది. దోషిగా తేలితే జైలు శిక్ష కూడా పడవచ్చు. సావనీర్‌గా ఏదైనా తీసుకెళ్లాలనుకుంటే చిన్న బొమ్మ చాలు, మొసలి తల అయితే 'పెద్ద నోరు' తెరిచి చట్టమే మింగేస్తుంది!



# స్పిరిట్‌లో ప్రభాస్ డబుల్ లుక్..

## సెకండాఫ్‌లో ఊహించని అవతారం?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టుల్లో 'స్పిరిట్' ఒకటి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తనదైన మేకింగ్ శైలిని చూపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే 'స్పిరిట్' గురించి వస్తున్న వార్తలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో ప్రభాస్ పాత్రకు సంబంధించి ఓ ఆసక్తికరమైన సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ గతంలో ఎన్నడూ కనిపించని విధంగా రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం.. 'స్పిరిట్'లో ప్రభాస్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు తగ్గట్టుగా ఒక ప్రత్యేకమైన లుక్‌లో ఆయన కనిపిస్తారని తెలుస్తోంది. అయితే సినిమా ద్వితీయార్ధంలో ప్రభాస్ మరో భిన్నమైన అవతారంలో కనిపిస్తారనే ప్రచారం ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ రెండు లుక్స్ మధ్య వ్యత్యాసం ఎలా ఉండబోతోంది? కథలో వచ్చే మలుపులకు ప్రభాస్ పాత్ర ఎలా అనుసంధానమై ఉంటుంది? అనే విషయాలపై అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'స్పిరిట్'లో మాఫియా నేపథ్యానికి కూడా ప్రాధాన్యత ఉండనున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ పాత్రలో వచ్చే మార్పులు కథను ఏ మలుపు తిప్పుతాయన్నది ఆసక్తికరంగా మారింది. పోలీస్ అధికారిగా ఆయన కనిపించే విధానం ఒకవైపు ఉంటే, ద్వితీయార్ధంలో మరో కోణంలో కనిపించడం సినిమాకు కీలక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. అయితే కథ, పాత్రల స్వరూపం, ప్రభాస్ లుక్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం నిజమైతే.. ప్రభాస్‌ను సరికొత్తగా చూపించేందుకు సందీప్ రెడ్డి వంగా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు భావించవచ్చు. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా క్రేజ్, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో కనిపించే తీవ్రత, విభిన్నమైన పాత్రల రూపకల్పన ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి. దర్శకుడి గత చిత్రాలు ప్రేక్షకుల్లో సృష్టించిన ప్రభావం నేపథ్యంలో 'స్పిరిట్' ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.




## దండోరా దర్శకుడితో నితిన్ 'అలియాస్ రుక్మిణి'.. విడుదల తేదీపై కీలక అప్‌డేట్!

టాలీవుడ్ నేచరల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఒకవైపు హీరోగా 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే యంగ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ డ్రామా 'అలియాస్ రుక్మిణి' చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'దండోరా' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళి కాంత్ దేవోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో, టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే, ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్‌ను రేపు ఉదయం సరిగ్గా 10:08 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రపు గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఈ చిత్రంలో నితిన్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై కూడా చిత్ర బృందం నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. 'యూనిసానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.



## గ్లామర్‌కే పరిమితం కావాలనుకోవడం లేదు.. ఇకపై అలాంటి పాత్రలే చేస్తా

బాలీవుడ్‌లో తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ దిశా పటాని ఇప్పుడు తన కెరీర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇకపై వైవిధ్యమైన, బలమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలు, భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటోందనే అంశాలపై దిశా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దిశా పటాని తొలిసారిగా 'ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో ప్రేక్షకులకు పరిచయమైంది. భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంది. ఈ పదేళ్లలో నటిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని దిశా తెలిపింది. విభిన్నమైన అనుభవాలు తనను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దాయని చెప్పింది. ఇప్పటివరకు తాను ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటించినప్పటికీ, ఇకపై తన కెరీర్‌లో కొత్త ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. సినిమా పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకోవడం ఒక ఎత్తయితే, నటిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. ఈ విషయాన్ని దిశా పటాని కూడా గుర్తించినట్లు ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ఇకపై ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా, తనలోని నటనా ప్రతిభను బయటపెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. కేవలం తెరపై అందంగా కనిపించడమే కాకుండా, కథలో కీలక పాత్ర పోషించే క్యారెక్టర్లు చేయాలని ఉందని దిశా తెలిపింది. ప్రేక్షకులు తన పాత్రతో భావోద్వేగపరంగా అనుసంధానమయ్యేలా ఉండాలని, కథను ముందుకు తీసుకెళ్లడంలో ఆ పాత్రకు ప్రాధాన్యం ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం దిశా పటాని 'హోలీగార్డ్స్ సాగా: ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. భారతీయ సినిమాలతో పాటు అంతర్జాతీయ ప్రాజెక్టుల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకుంటున్న ఆమెకు ఈ చిత్రం కెరీర్‌లో మరో కీలక అడుగు కానుంది.



## 'పని కట్టుకుని మరి చేస్తున్నారు.. ఎందుకు ఇలాంటి పనులు'

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సంచలన కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో తనపై, భార్య రష్మికపై వస్తున్న ట్రోల్స్, నెగిటివిటీపై సీరియస్‌గా స్పందించారు. రణబాలి ట్రైలర్ ఈవెంట్‌కు హాజరైన విజయ్.. విమర్శలపై స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. నా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వాళ్లకు బలుపులా అనిపిస్తే నేను తగ్గాలా? ఎవరికోసం నేను మారబోనంటూ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌లో 90 శాతం కావాలని ఒక గ్రూప్ క్రియేట్ చేస్తున్నవేనని విజయ్ దేవరకొండ ఆరోపించారు. ఒక 50 మంది కూర్చుని ఒక్కొక్కరు 20 నుంచి 1000 అకౌంట్స్ క్రియేట్ చేసి కావాలని నెగిటివిటీని సృష్టిస్తున్నారని విజయ్ విమర్శించారు. రణబాలి సినిమా ట్రైలర్ రాకముందే ఇది బ్రిటీశ్ సినిమా అంటూ కొన్ని వర్గాలు కావాలని వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరినైనా కలవకుండానే, వ్యక్తిగతంగా తెలియకుండానే ఇలా బలమైన అభిప్రాయాలను క్రియేట్ చేయడం వెనుక ఒక పెద్ద మెషినరీ పనిచేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తెలుగు సినిమా అయిన రణబాలి కాకుండా మనం జైలర్-2కు పోదాం అని సడెన్‌గా 50 అకౌంట్స్ నుంచి ఒకే రీల్ షేర్ అవుతుందన్నారు. అందరూ ఒకే అభిప్రాయాన్ని రీల్‌గా షేర్ చేస్తున్నారంటే ఎవరో కూర్చొని డబ్బులు పెట్టి మరీ చేయిస్తున్నారని అర్థం.. వ్యవస్థ అలా తయారైంది. దీన్ని మనం ఆపలేమన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..' ఇప్పుడు డబ్బులు ఇచ్చి చేయిస్తున్న వాడు రేపు ఏఐతో కూడా అదే పని చేయిస్తారు. అప్పుడు ఈ పనిచేసే వాళ్లు ఏం చేస్తారు? సినిమాను ప్రచారం చేయడానికి నేను సపోర్ట్ చేస్తా. ఎవరో ఒకరు బాగుపడతారు. అదే టూల్‌ను ఒకరిని కిందకు లాగడానికి ఉపయోగిస్తే ఎందుకురా ఈ పనులు అనిపిస్తుంది. ఇలా ఇండస్ట్రీలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి నాకు ఏడేళ్లు పట్టింది. నేను ఖాళీ చేతులతో వచ్చి, నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వచ్చా. ఏడేళ్ల నుంచి అర్థం కాలేదు. గత ఏడాది ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. నాకు ఏం జరుగుతుందో అర్థమైంది' అనిఅన్నారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com